


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 26 ఏప్రిల్ 2025 16 పేజీలు


# "గుండి" హైలెవల్ బ్రిడ్జికి మోక్షం ఎప్పుడో?





- నిధులు మంజూరైన "వీడని గ్రహణం"..
- శంకుస్థాపన చేసి 20 నెలలు..నిర్మాణానికి ఎన్నేళ్లు?...



సూర్య రామడుగు

అది కరీంనగర్ గోపాల్‌రావు పేట ప్రధాన రహదారి.. ప్రతినిత్యం వేలాదిమంది ఈ రహదారి పైనే ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆ రహదారి మూతపడుతుందనేది నగ్న సత్యం.. మరి వివరాలు ఏంటో సమస్య ఏంటో చదవండి... కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గ్రామంలో బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిపై లో లెవెల్ బ్రిడ్జి దశాబ్దాల క్రితం నిర్మించారు.. ఈ బ్రిడ్జి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది.. బ్రిడ్జి కింద ఆనాడు సిమెంటుతో కూడిన ఇనుప( చువ్వలు )సలాకలు బయటకు తేలాడుతూ కనిపిస్తున్నాయి..

2లో

### మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో

## సమన్వయంతో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- మాదక ద్రవ్యాలపై జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించిన కలెక్టర్

సూర్య రాజన్న సిరిసిల్ల

2లో



## ఉరి వేసుకుని ఒకరు ఆత్మహత్య

- మరొకరు అనుమానాస్పద మృతి, ఒకే ఇంట్లో ఘటన
- కలకలం రేపుతున్న మరణాలు





సూర్య గంభీరావుపేట

గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో ఒకరు ఆత్మహత్య చేసుకోగా మరొకరు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఇద్దరు ఒకే ఇంట్లో చనిపోవడంతో పలు (మిగతా 2లో)

### భూ సమస్యల సత్వర పరిష్కారానికే

## భూభారతి చట్టం

- రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు
- ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ
- అందరికీ కనబడేలా భూముల వివరాలు
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి




సూర్య జమ్మికుంట

నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్ర వారం జమ్మికుంట మున్సిపల్ కార్యా లయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు.కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలే కపోయామని అన్నారు.ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక .. ఎలా (మిగతా 2లో)

# "గుండి" హైలెవెల్ "బ్రిడ్జికి మోక్షం"ఎప్పుడో?...

**సూర్య రామడుగు**

సిమెంట్ అంతా పెచ్చులూడిపోయి రేపు మాపో కూలిపోయే దశలో ఉంది. ఇలాంటి శిథిలావస్థకు చేరుకున్న దశాబ్దాల క్రితం నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జిపై ప్రతినిత్యం కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి గోపాల్ రావు పేట మీదుగా జగిత్యాల జిల్లా పెగడపల్లి గొల్లపల్లి ధర్మారం మండల కేంద్రాలకు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు వాహనాలలో వెళుతుంటారు.. ఇంతే కాకుండా రామడుగు మండలంలోని పలు గ్రామాల నుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల బస్సులు ఆటోలు ఆర్టీసీ బస్సులు ప్రతినిత్యం వెళుతున్నాయి.. పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలోని మెగా కంపెనీలో జరుగుతున్న నిర్మాణాల కోసం భారీ వాహనాలు సైతం ఈ బ్రిడ్జి పైనుండే వెళుతున్నాయి. దీంతో బ్రిడ్జిపై గుంతలు గుంతలు గా మారడంతో మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తరచూ మొరం పోయిస్తూ గుంతలను పూడుచుతున్నారు. గత ఏడాది వర్షాకాలంలో అత్యధిక వర్షాల వల్ల చెరువు పూర్తిస్థాయిలో నిండడం వల్ల మత్తడి దూకి ఈ లో లెవెల్ బ్రిడ్జి పైనుండే నీరు వెళ్ళింది.. దీంతో రహదారి మూసివేయడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి గత బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023 ఆగస్టు 8న అప్పటి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బ్రిడ్జి నిర్మాణం కోసం 2 కోట్ల15 లక్షలతో శంకుస్థాపన కూడా చేశారు.. శంకుస్థాపన చేసి 20 నెలలు గడిచిపోయి నప్పటికీ కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది బ్రిడ్జి పరిస్థితి.. ఈ సమస్యను చొప్పదండి మేడిపల్లి సత్యం నూతన హై లెవెల్ బ్రిడ్జిని త్వరితగతిన పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టకపోతే ఆందోళన చేస్తాం...**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్...**



.. గుండి గ్రామంలో దశాబ్దాల క్రితం నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది.. వర్షాకాలం వచ్చిందంటే బ్రిడ్జి పై నీరు వెళ్లడం వలన ప్రయాణికులకు ఆటంకం కలుగుతుంది.. భారీ వాహనాలు సైతం ఈ రహదారి పైన వెళ్లడం వలన బ్రిడ్జి ఎప్పుడు కూలుతుందో కూడా తెలియని పరిస్థితి... ప్రస్తుత చొప్పదండి ఎమ్మెల్యే సత్యం బ్రిడ్జి నిర్మాణం వేసవికాలం ముగిసేలోపే పూర్తి చేయించాలని కోరుతున్నాం.. లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి ఈ బ్రిడ్జిపైనే ఆందోళన చేపడతాం.

# మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలి

## - మండల స్థాయిలో డ్రగ్స్ నియంత్రణపై సమావేశాలు నిర్వహించాలి

## - గ్రామాలలో గంజాయి పై సమాచారం అందితే వెంటనే పోలీసులకు తెలియజేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,వ్యవసాయ శాఖ ముఖ్య ప్రణాళిక అధికారి ప్రస్తుతం క్రాప్ కటింగ్ పరిశోధనలు జరుపుతున్నారని, వీరితో సమయం చేసుకుంటూ ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో ముగుస్తున్నందున పరిసరాల్లో ఉన్న పాన్ షాప్ వంటి వాటి పై నిఘా పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో తహసిల్దార్, ఎంపిడిఓ, పోలీస్, మండల వ్యవసాయ అధికారి వైద్య అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహి



ంచి డ్రగ్స్ నియంత్రణ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమయంలో ఆకస్మికంగా తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న బార్లు, వైన్ షాప్ ప్రభుత్వ నిర్దేశిత సమయపాలన పాటించేలా చూడాలని అన్నారు. బార్ నిర్వాహకులతో వాట్స్ అప్ గ్రూప్ తయారు చేయాలని ప్రతి రోజూ ఎప్పుడు మూసి వేస్తున్నారో సమాచారం అందించాలని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అవగాహన కార్యక్రమాల్లో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలు వివరించే వీడియోలను, పోస్టర్లను ప్రదర్శించాలని అన్నారు. డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్లను పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారుల వద్ద అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్యారోగ్యశాఖ అధికారికి సూచించారు. కళాశాలలో సడన్ గా వింతగా ప్రవర్తించే విద్యార్థులను గుర్తించాలని, ఎవరైనా డ్రగ్స్ గంజాయి తీసుకుంటున్నట్లు తెలిస్తే వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందజేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు, ఇటుక బట్టీల వద్ద అసిస్టెంట్ లేబర్ అధికారి ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో డ్రగ్స్ మాదకద్రవ్యాల నియంత్రణకు పక్కా నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ చిన్న సంఖ్య లో ఉన్నా కూడా తప్పనిసరిగా సీజ్ చేయాలని అన్నారు. జిల్లాలో ఓపెన్ డ్రింకింగ్ బంద్ చేయాలని అన్నారు. ఆలయ పరిసరాల ప్రాంతంలో వైన్ షాప్ ఉండకుండా చూడాలని అన్నారు. గ్రామ స్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి అలవాటు ఉన్నట్లు ఏదైనా అనుమానం కలిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని, మా దగ్గర అవసరమైన మేర డ్రగ్స్ నిర్ధారణ కిట్లు, నార్కోటిక్స్ గుర్తించే డాగ్స్ అందుబాటులో ఉన్నాయని వెంటనే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వాల్ పోస్టర్స్, హ్యాండ్ బుక్ లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధా బాయి , అసిస్టెంట్ లేబర్ అధికారి నాజర్ అహ్మద్, డ్రాగ్ ఇన్స్పెక్టర్ భవాని, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఫుడ్ సేఫ్టీ అధికారి అనుషవిద్యా, వ్యవసాయ శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి చట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు.భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు.కొత్త చట్టంలో మని షికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు.ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమా ర్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహాణీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తార న్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతు లకు కల్పించారని వివరించారు.రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్య లను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభు త్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసి ల్దార్, ఆర్డీఓ లకు అప్పగించిందన్నారు. దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు. హుజూరా బాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడు తూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరిం చారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాల ను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని.. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సదస్సుల్లో ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని ఒకరు ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

అనుమానాలకు తావిస్తోంది. ఉల్లి శ్రీకాంత్ (35 ) తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా, తన ఇంటికి సమీపాన ఉన్న చెరుకూరి రేఖ (30) కూడా అదే ఇంట్లో అనుమాన స్థితిలో మృతి చెందింది. మృతుడు శ్రీకాంత్ భార్య తన తల్లి గారి ఇంటికి వెళ్లగా మృతురాలు రేఖ భర్త బతుకుదెరువు కోసం గల్ఫ్ లో ఉంటున్నాడు. రేఖకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. శ్రీకాంత్ కు మాత్రం ఇంకా పిల్లలు కాలేదు. సంఘటన తెలిసిన ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్ స్థానిక ఎస్సై ప్రేమానందం సంఘటనా వద్దకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రమాదవశాత్తూ వృద్ధుని మృతి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ (78)గత కొంత కాలంగా మానసిక స్థితి సరిగా లేక శుక్రవారం తన ఇంటి ముందు గల అదే గ్రామానికి చెందిన శరత్ రెడ్డి వ్యవసాయ బావిలో పడి నీటి మునిగి మృతి చెందాడు. మృతుని పెద్ద కుమారుడు మహమ్మద్ ఇబ్రహీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# గుండ్లపల్లి సిపిఐ నూతన గ్రామ శాఖ ఎన్నిక

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం లో గుండ్లపల్లి గ్రామం లో భారత కమ్యూనిస్ట్ పార్టీ సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం హాజరు అయ్యారు. సిపిఐ గ్రామశాఖ ను ఎన్నుకోవడం జరిగింది గ్రామ కార్యదర్శిగా బోయిని తిరుపతి సహాయ కార్యదర్శిగా కల్వల రాజును ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంపత్ కిష్టయ్య తిరుపతి బచ్చంటి రామయ్య ఆంజనేయులు కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

**సూర్య, జమ్మికుంట రూరల్**



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వావిలాల గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ దోమలు కుట్టకుండా దోమ తెర ఉపయోగించాలని, దోమలను చంపడానికి ఇంట్లో దోమల మందు కొట్టాలని, వీల్కైతే తలుపులు, కిటికీలకు దోమలు రాకుండా ఆపే నెట్ లు బిగించాలని దోమలు వచ్చి నిలవకుండా ఉండేందుకు ఫ్యాన్లు, ఏసి లు ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు, డాక్టర్ చందన, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సంధ్య, డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ విజయ్, సూపర్వైజర్లు రత్నకుమారి, అరుణ, కుసుమ కుమారి, సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో స్వచ్ఛంద బంద్

**కొడిమ్యాల సూర్య**

ఉగ్రవాద మత దాడులను ఖండిస్తూ దాడిలో మృతిచెందిన కుటుంబాలకు సంతాపంగా కొడిమ్యాల లో స్వచ్ఛంద బంద్ చేశారు.పహల్గవ్ లో పర్యటిస్తున్న పర్యాటకులను విచక్షణ రహితంగా మత ఆధారంగా కలమా చదువకపోతే అతి కిరాతకంగా చంపడం దారుణమైన చర్య ఇట్టి ఉగ్రవాద చర్యను తీవ్రంగా ముక్తా కంఠం తో 140 కోట్ల హిందూస్తాన్ భారతీయులు ఖండిస్తూ..అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను వారిని పెంచి పోషిస్తున్న అధిపతులను సహకరిస్తున్న వారిని వదిలిపెట్టకుంట దేశ ప్రధాని చర్యలు తీసుకోవాలని ఈ సమయంలో దేశ పౌరుడు పౌరులు అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలి అని ఉగ్రవాదమును అరికట్టాలి అని బంద్ లో పాల్గొన్న సీనియర్ నాయకులు తెలియజేయడం జరిగింది.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 26 ఏప్రిల్ 2025



# వరి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- రుద్రంగిలో కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని ఆకస్మిక తనిఖీ చేస్తున్న ప్రభుత్వ విప్**

**సూర్య రుద్రంగి**

వరి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో సహ కార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేసి కొనుగోలుపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని సేకరించిన ఎప్పటి కప్పుడు కొనుగోలు చేసి సత్వరమే తరలించాలన్నారు. ధాన్యం విక్రయాల్లో రైతులకు ఇబ్బం



దులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తరలింపులో వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఇప్పటివరకు లారీల కొరత ఉండేదని ఇకనుండి వీలైనన్ని ఎక్కువ లారీలను తరలించి సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు అక్కడ పకడ్బందీగా చర్యలు తీసుకుంటామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, తర్రె లింగం, గంగాధర్, ఎర్రం రాజలింగం, గడ్డం స్వామి, సనుగుల గంగాధర్, దయ్యాల శ్రీనివాస్‌తో పాటు రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో వస్తున్న అధునాతన సాంకేతిక విధానాలను అందిపుచ్చుకోవాలి

**- జిల్లా ఏరువాక కేంద్రం కరీంనగర్ - వ్యవసాయ జగ్జీవన్ రామ్ కళాశాల విద్యార్థులచే రైతు సదస్సు**

**సూర్య బోయినపల్లి**

జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెల విద్యార్థులు తడగొండ గ్రామంలో రైతు సదస్సు. వ్యవసాయ ప్రదర్శనతో పాటు వానకాలం పంటల ప్రణాళిక మీద రైతులతో శాస్త్రవేత్తల చర్చా గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా.కె.మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ, వ్యవసాయంలో వస్తున్న అధునాతన సాంకేతిక విధానాలని అందిపుచ్చుకోవాలి సూచించారు. అలాగే రాబోయే వానకాలంలో రైతులందరూ పంటల సాగులో శాస్త్రవేత్తల చెప్పే మెళకువలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంచాలకులు డా.డి.శ్రీలత మాట్లాడుతూ రైతులందరూ మారుతున్న వాతావరణానికి అనుగుణంగా పంటల సరళిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అదే విధంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను





సాగు చేసినట్లయితే రైతులకు లాభం ఉంటుందని తెలియచేసారు. బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల జిల్లెల్ల, అసోసియేటెడ్ డీన్ డాక్టర్ కే.బి.సునీత దేవి మాట్లాడుతూ వివిధ పంటలలో నూతన పద్ధతులను నీటి యాజమాన్యంపై రైతులకు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం మాట్లాడుతూ పంటల మార్పిడి మరియు యాజమాన్య పద్ధతులపై రైతులకు సూచనలు ఇచ్చారు. తదనంతరం వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డాక్టర్ మధుకర్ రావు, వానకాలం ఆరుతడి పంటల సాగు ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. తరువాత డా. జి ఉషారాణి, వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి విడుదలైన వంగడాల గురించి తెలిపారు. తరువాత జిల్లా ఏరువాక కేంద్రం, శాస్త్రవేత్త డా. ఎం. రాజేంద్రప్రసాద్ వివిధ పంటలలో చీడపీడల గురించి తెలిపారు. వ్యవసాయ ప్రదర్శనలో భాగంగా గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం విద్యార్థులు, వ్యవసాయ ప్రదర్శనలు ఏర్పాటు చేసి వాటి ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా.కె. మదన్ మోహన్ రెడ్డి శాస్త్రవేత్త డా.రాజేంద్రప్రసాద్, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ హెడ్, డా.జి. ఉష రాణి శాస్త్రవేత్త డా.పి. మధుకర్ రావు, బాబు జగ్జీవన్ రావు వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఇందుజా, డా. మాధవి, డా. అరుణ్, జిల్లా వ్యవసాయ అధికారిని అఫ్జల్ బేగం, వ్యవసాయ సహా సంచాలకులు రామారావు, మాజీ సర్పంచ్ చింతం రమేష్, మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, చేపూరి కనకయ్య, బుర్ర రాజు, మండల వ్యవసాయ అధికారులు కవిత, వ్యవసాయ విస్తరణ అధికారులు RAWEP విద్యార్థినులు, రైతులు పాల్గొన్నారు.

## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

**- అజ్జు వేణు**

**సూర్య సిరిసిల్ల టౌన్**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.సిరిసిల్ల శివనగర్ శివాలయం ఫంక్షన్ హాల్లో అన్ని జిల్లాల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జు వేణు అధ్యక్షతన సమావేశం జరిగింది.మొదటగా రెండు రోజుల క్రితం జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ మృతి చెందిన టూరిస్టులకు సంతాపం ప్రకటించారు.అనంతరం పలు సంఘాల నాయకులు





మాట్లాడుతూ బ్రిటిష్ వారితో కొట్లాడి సాధించుకున్న 49 చట్టాలను ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం 4 కోడుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. సమ్మె చేసే హక్కును కోల్పోవాల్సి వస్తుందని,కనీస వేతనం అమలు కావడం లేదన్నారు.కార్మికులంతా కేంద్ర ప్రభుత్వంపై తిరగబడకుంటే కార్మికుల హక్కులు పూర్తిగా హరించి వేస్తారని అన్నారు. అన్ని రంగాల కార్మికులు ఒక్కతాటిపైకి వచ్చి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, జిందం ప్రసాద్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు, ఎగమంటి ఎల్లారెడ్డి, ఐఎన్ టియుసి నాయకులు గొట్టె రుక్మిణీ, వెంగల శ్రీనివాస్, ఆకుల రాములు, మచ్చ అనసూయ, కురపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శించేందుకు పోటీ పడతారు

- **కానీ రైతులను పట్టించుకోరా?**
- **ప్రజల మధ్యలో ఉండి అండగా ఉంటున్న కేకే మహేందర్ రెడ్డి**
- **రజతోత్సవ సభపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదా?**
- **యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు అరుట్ల మహేష్ రెడ్డి**

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు అరుట్ల మహేష్ రెడ్డి శుక్రవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని 7 రోజులు అవుతున్న రైతన్నను స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.రైతుల కష్టం వరుణుడి పాలైంది అన్నారు. రజతోత్సవ సభపై ఉన్న శ్రద్ధ రైతులపై లేకపోవడం సిగ్గుచేటన్నారు.కనీసం రైతుల్ని పరామర్శించే తీరిక స్థానిక ఎమ్మెల్యే అయిన మీకు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.రజతోత్సవ సభలు పెడితే భరోసా వచ్చినట్లేనా అని అన్నారు.పంట నష్టపోయిన రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని,రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఓడిన, గెలిచిన ప్రజల మధ్యలో ఉండి వారికి అండగా ఉంటున్నారన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్ ఆధ్వర్యంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలైన ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం నేడు గగనమై పోవడంతో వారికి ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆదుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంతయ్య,సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య గజన్ నాయక్, సంతోష్ నాయక్, లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టూరిస్టులపై కాల్పులను నిరసిస్తూ సిరిసిల్ల మజీద్ కమిటీ ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**





జమ్ము కాశ్మీర్లోని పహాల్గావ్‌లో టూరిస్టులపై జరిపిన కాల్పులను నిరసిస్తూ సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. పాకిస్తాన్ టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. సిరిసిల్ల జామా మజీద్‌లో ప్రార్థనలు ముగిసిన తర్వాత మధ్యాహ్నం ముస్లింలంత జమ్మూకాశ్మీర్లో టూరిస్టులపై జరిపిన దాడులను నిరసిస్తూ పట్టణంలో ర్యాలీ చేపట్టారు.మసీదు నుండి గాంధీ చౌక్ వరకు టెర్రరిజానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది.అనంతరం మజీద్ కమిటీ అధ్యక్షుడు శమీ,మాజీ అధ్యక్షుడు ఎండి సలీం మాట్లాడుతూ భారతీయులపై పాక్ టెర్రరిస్టులు దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. ముస్లిం కురాన్ గ్రంథంలో ఎక్కడ కూడా మనుషులను చంపమని లేదని, భారత దేశంలో హిందూ ముస్లింలు అన్నదమ్ముల వలె కలిసుంటున్నామని మమ్మల్ని వేరు చేసేందుకు ఇతర దేశాల వారు కుట్రలు చేస్తున్నారని అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు.

## వీర్నపల్లి ఈ నెల 27న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మోడల్ స్కూల్ 6వ తరగతిలో 100 సీట్లకు, 7,8,9,10వ తరగతిలో బ్యాక్ లాగ్ సీట్లకు ఈ నెల 27న ప్రవేశపరీక్ష స్కూల్లో ఉంటుందని ప్రిన్సిపల్ డా.కె.అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6వ తరగతి పరీక్షకు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 7,8, 9,10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు వారి ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకుని రావాలని తెలిపారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శనివారం 26 ఏప్రిల్ 2025




# జగిత్యాల జిల్లా సమగ్ర స్వరూపం

## - పుస్తకావిష్కరణ చేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాదు వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాకు సంబంధించిన భాష, సాహిత్యం అనేక అంశాలపై వివిధ వ్యాసకర్తలు రచించిన జగిత్యాల జిల్లా సమగ్ర స్వరూపం పుస్తకావిష్కరణ కార్యక్రమం జగిత్యాలలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగింది. ముందుగా టెర్రరిస్టుల అమానుష కాల్పుల వల్ల మృతి చెందిన అమాయక ప్రజలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పుస్తకావిష్కర్తగా జగిత్యాల జిల్లా శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ తెలంగాణ సారస్వత పరిషత్తుది వజ్ర సంకల్పమని, తెలుగు భాషా, సంస్కృతి సాహిత్య అభ్యున్నతికి ఏ




కార్యక్రమం తలపెట్టినా అది సంపూర్ణం చేసిన ఘనత వారికి ఉందని, తెలంగాణ భాష సాహిత్యం పునర్నిర్మాణంలో తెలంగాణ సారస్వత పరిషత్తు కృషి ప్రశంసనీయమని అన్నారు. జగిత్యాల జిల్లా సమగ్ర స్వరూపాన్ని ఒక పుస్తకంగా తీసుకురావడం, అందునా ఈ పుస్తకాన్ని నా చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమ అధ్యక్షులు తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య మాట్లాడుతూ నిజాం కాలం నుండే తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతిని పరిరక్షించడంలో తెలంగాణ సారస్వత పరిషత్తు అనేక కార్యక్రమాలను నిర్వహించడంలో ముందంజలో ఉందన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము, జిల్లా సమగ్ర స్వరూపం పుస్తక కోర్ కమిటీ సభ్యులు కూకట్ల తిరుపతి, బూర్ల చంద్రశేఖర్, తిరునగరి శరత్ చంద్ర, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, గిరి నాగభూషణం, కళాశాల సి.పి.డి.సి. కార్యదర్శి డా.జి.శ్రీలత తదితరులు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జి.చంద్రయ్య, డాక్టర్ వరప్రసాద్, ఎం.ఎ.రహీమ్, శ్రీమతి సంగీత రాణి, సాసాల మల్లికార్జున్, కుమారి నీరజ, జమున, వ్యాసకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరగవద్దు

## - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామం PACS వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించి వేగవంతం చేయాలని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచనలు జారీ చేశారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు



చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలి అని అన్నారు. అలాగే, ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు, లారీ ట్రక్ సెట్ తప్పనిసరిగా ఎంట్రీ చేయాలన్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఎంత ధాన్యం వస్తుందనీ ఒక్కో లారీలో ఎన్ని బస్తాలు అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలి అని సూచించారు. ధాన్యం సెంటర్లలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, నీటి సదుపాయం, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలంలోని కోరుట్ల డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ ఫారుక్, ఎంపీడీవో కమిషనర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ సమీపంలోని శ్రీ ధన్వంతరి దేవాలయంలో శుక్రవారం సుహాసినిలు నిర్వహించిన కుంకు మార్చన కార్యక్రమం ఘనంగా జరిగింది. నాల్గవ శుక్రవారం సందర్భంగా శ్రీ సూర్య ధన్వం తరి దేవాలయంలో వెలసిన మాతా ధన లక్ష్మీదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం మహిళలు భక్తులు భక్తి, శ్రద్ధలతో గావించారు. మాతలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంల ఆశీర్వచనములతో సన్మానించారు. దేవాలయ సప్తమ బ్రహ్మోత్సవాలు మే 8 నుండి 12 వరకు ఐదు రోజుల పాటు జరుగుతాయని ఆలయ ఆర్గనైజింగ్ కార్యదర్శి వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ప్రతి శుక్రవారం సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుపబడుతాయని, దీనికి ఎలాంటి రుసుము లేదని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చుతారని, రవాణా సౌకర్యం కలదని అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరని ఆలయ ఆర్గనైజింగ్ కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్.వడ్లగట్ల రాజన్న, ధర్మకర్త భారతాల రాజసాగర్, ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, సాయి రాణి, విజయ, పద్మావతి, సుమన, దేవి, భారతిలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ నియమ నిబంధనలు పాటించాలి

## - జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రైవేట్ ఆస్పత్రులు నియమ నిబంధనలు పాటించాలని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్‌తో కలిసి ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులు ,స్కానింగ్ సెంటర్స్ నిబంధనలు అతిక్రమించకుండా ప్రజలకు వైద్యం అందించాలని, ప్రతి నెల ఫారం ఎఫ్‌లను ఆన్లైన్లో సబ్మిట్ చేసిన తర్వాత ఒక కాపీ వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఐదవ తారీకు లోపల సబ్మిట్ చేయవలెనని తెలిపారు. స్కానింగ్ చేసే చోట పేషంట్లకు కనబడే విధంగా లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని తెలిపే ఫ్లెక్సీలను



అతికించవలెనని, సిజేరియన్ ఆపరేషన్ జరిగినట్టయితే సి సెక్షన్ ఆడిట్ ఫార్మ్స్ జిల్లా కార్యాలయంలో సమర్పించవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్ సూపర్వైజర్ శ్యామ్ పాల్గొన్నారు.

# నేడు మల్లాపూర్ బంద్

**సూర్య మల్లాపూర్**



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో జరిగిన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ మండల కేంద్రంలో నేడు బిజెపి ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బంద్‌లో వర్తక, వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని తమ దుకాణాలను మూసివేసి సంఘీభావం తెలపాలని భారతీయుల ఐక్యతను చూపాలని కోరారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్లలోని 100 పడకల ఆసుపత్రిలో త్రాగు నీటి సమస్య పరిష్కారానికై బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి ఇచ్చిన 2 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆరో వాటర్ ప్లాంట్‌ను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించి పూర్తి స్టాఫ్‌ను, పరికరాలను అందించాలని ఆరోగ్య శాఖ మంత్రినీ మీడియా ముఖంగా కోరారు.

# అన్నదాతల కోసం కొనుగోలు కేంద్రంలో చలి వేంద్రం ప్రారంభం

**సూర్య - కథలాపూర్**




అన్నదాతల దాహం తీర్చాడానికి మండలంలోని దుంపేట వరి కొనుగోలు కేంద్రంలో కీ.శే.ఊడుగుల లక్ష్మణ్ జ్ఞాపకార్థం చలి వేంద్రంను ప్రారంభించినట్లు ఉడుగుల రాజేందర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ముగింపు అయ్యేంత వరకు ఈ చల్లని నీటిని ప్రతిరోజూ అన్నదాతలకు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రైతులు నీటి ధాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్యాల రమేశ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎం.డి రఫీ, జెల్ల వేణు గోపాల్, దండిక లింగం, మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తక్కురి రాజారెడ్డి,తీగెల నరేష్, జవిడి రవి, బోదసు రాజు, సుద్దాల లక్ష్మణ్, తునికి స్వామి, రాధారపు సత్తయ్య, బిగుందేటి భూమయ్య, సుద్దాల రవి, అంబటి జలంధర్, మారంపెల్లి గంగారాం, చెన్నవేని మహేష్, తోట అశోక్, దొప్పల గంగారాజం, గుండేటి రవి,తీగెల మల్లేశం,పంబాల నవరాజ్, సుద్దాల రాములు,చెప్యాల శేశి, జూపాక తుక్కయ్య, తీగెల రాజారెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

# వడదెబ్బతో యువకుడు మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మంచినీళ్ల భావి వద్ద నివాసం ఉంటున్న గొల్లపల్లి జగన్ గౌడ్ (38) వడదెబ్బతో శుక్రవారం మృతి చెందాడు. రెండు రోజులుగా అస్వస్థతకు గురైన జగన్ గౌడ్ ఆపస్మారక స్థితికి చేరుకొని శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య జల (36) ఇద్దరు చిన్నారులు నిక్షిత, శ్రీ నిత్య ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంక్ విద్యార్థులకు సన్మానం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని కొత్తదామరాజ్ పల్లిలో గల కేరళ హై స్కూల్‌లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించడం అభినందనీయం అని కేరళ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సీబి అనిల్ సింగ్, కరస్పాండెంట్ సీనా లు అన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపిసి విభాగంలో 992 మార్కులు సాధించిన కాటిపెల్లి సాహిత్య రెడ్డి, 990 సాధించిన మామిడాల రవళి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ 463 సాధించిన మామిడాల లిఖితలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో చదవాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 26 ఏప్రిల్ 2025



## మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రపంచ మలేరియా దినోత్సవంలో భాగంగా మలేరియా నివారణపై శుక్రవారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ వరకు ర్యాలీగా వెళ్లి అయ్యప్ప కూడలిలో మానవహారం నిర్వహించి మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ మలేరియా సోకకుండా ఉండాలంటే



పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని పేర్కొన్నారు.దోమలు వృద్ధి చెందకుండా దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు చేపట్టాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. 2030 నాటికి మలేరియా నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇంటి పరిసరాలలో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడేగా పాటించాలని అన్నారు. ఎవరికైనా చలితో కూడిన జ్వరం వస్తె దగ్గర లోని ప్రభుత్వాసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లలో రక్తపరీక్ష చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ వి. వాణిశ్రీ, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, కె. ఉమామహేశ్వర్ రమేష్, రాజేశం, రవీందర్, అంజయ్య, సబ్ యూనిట్ అధికారులు, రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27న జిల్లా స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల మైదానంలో ఈనెల 27 ఆదివారం సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల,బాలికల సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి భాష బోయిన వాసు తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరుకావాలని,క్రీడాకారులు 1-1-2008 నుండి 31-12-2010 మధ్య జన్మించిన వారై ఉండాలని అన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు మే నెల 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు జగిత్యాల జిల్లా స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## రాజీవ్ యువ వికాసానికి ఈనెల 28, 29న సర్టిఫికెట్ల పరిశీలన

**సూర్య మంథని**



రాజీవ్ యువ వికాసం పథకానికి సంబందించి అర్హులను ఎంపిక చేయడానికి ఈనెల 28, 29 తేదీలలో ధరఖాస్తుదారుల ఒరిజినల్ సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ నిర్వహించను న్నట్లు మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహార్ తెలిపారు. మంథని మున్సిపాలిటి కార్యాలయంలో ఆయా బ్యాంకు శాఖల అధికారులు నిర్వహించే ఒరి జినల్ సర్టిఫికేట్స్ వెరిఫికేషన్‌లో ధరఖాస్తు దారులు తాము ధరఖాస్తులో సూచించిన బ్యాంకుల వారీగా 28వ తేదీన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎడిబి) మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, 29వ తేదీన యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు, కెనరా బ్యాంకు, కేడీసీసీ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు మంథని శాఖల అధికారులతో నిర్వహించే ఈ కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకున్న వారు ఒరిజినల్ ధృవీకరణ పత్రాలు ఆధార్, పాన్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, కుల ధృవీకరణ పత్రం. రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం మొదలైనవి వెంట తీసుకొని మున్సిపల్ కార్యాలయానికి హాజరు కావాలని కమిషనర్ కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

**- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య మంథని రూరల్**

ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని అధ్వర్యంలో మండలంలోని పోతారం, మల్లెపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు అరుగాలం శ్రమించి పండించిన పంటను



దళారులకు విక్రయించరాదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి గ్రేడ్ ఏకు రూ.2320, సాధారణ రకానికి 2300మద్దతు ధర పొందాలని సూచించారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సహకార సంఘం ద్వారా 35 కేంద్రాలను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు దాసరి లక్ష్మి-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమ-సురేష్ రెడ్డి, నాయకులు అజీంఖాన్, జాగిరి సదానందం, ఎరుకల మధు, ఎర్ల ప్రమీల, తాళ్లపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్ర దాడి అమానుష చర్య

**సూర్య మంథని రూరల్**



కశ్మీర్ లోని పహల్గాంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అమాయక పర్యాటకులను టెర్రరిస్టులు కాల్చి చంపిన ఘటన అత్యంత హేయమైన చర్య అని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పహల్గాం దుర్ఘటనలో మృతులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28 మంది అమాయక ప్రజలను పొట్టన పెట్టుకున్నారన్నారని, అతి క్రూరమైన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వాకార్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులు కుక్కడపు రామ్మూర్తి, కోశాధికారి చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శి చిట్టిమల్ల సంతోష్, విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, గౌరవ సలహాదారు కర్రు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, ఎం ఎస్ రెడ్డి, ఎక్కేటి మల్లారెడ్డి, జర్నలిస్టులు పోతరాజు సమ్మయ్య, బర్ల సంపత్, హరీష్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు రావుల తిరుమలితో పాటు ఓపెన్ జిమ్ అసోసియేషన్ అధ్యక్షులు కూర కోటేష్ సభ్యులు పాల్గొన్నారు.

## మే 3న పట్టుబడిన రేషన్ బియ్యం బహిరంగ వేలం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన రేషన్ బియ్యం కలెక్టర్ ఆదేశాల మేరకు మే 3న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ డి.రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 61 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉందగా, ప్రభుత్వం నిర్ణయించిన ధర క్విం.రూ 3900. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు తక్కువ కాకుండా పెద్దపల్లి సివిల్ సప్లై గోదాంలో బహిరంగ వేలంలో పాల్గొనేవారు రెండువేల రూపాయలు ధరావస్తు కట్టి ఉదయం 10 గంటలకు వేలంలో పాల్గొనాలని కోరారు. వేలం దక్కని వారికి వేలం ముగిసిన తర్వాత చెల్లించిన ధరావస్తు పైకము తిరిగి ఇవ్వబడుతుందని తెలిపారు.

## వ్యాపారస్తులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి

**- మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్**

**సూర్య మంథని**



మంథనిలో వ్యాపారస్తులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడద్దని కమిషనర్ మనోహర్ తెలిపారు. పట్టణంలోని వివిధ దుకాణ వ్యాపారస్తులకు నేరగాళ్లు ఫోన్ చేసి దుకాణ వివరాలు చెప్పి మున్సిపల్ కార్యాలయము నుండి తాము మాట్లాడుతున్నామంటూ, ట్రేడ్ లైసెన్స్ డబ్బులు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా చెల్లించాలని లేకపోతే మీ దుకాణములకు ఫైన్ వేసి సీజ్ చేయ బడుతాయి అని బెదిరించి డబ్బులు వసూల్లకు పాల్పడుతున్నారనీ, ఇప్పటి వరకు మంథని మున్సిపల్ పరిధిలో అనేక దుకాణదారులకు పలు ఫ్రాడ్ ఫోన్ కాల్స్ వచ్చినట్లు మున్సిపల్ కార్యాలయానికి సమాచారం వచ్చింద న్నారు. కావున ప్రజలు నేరుగా మంథని మునిసిపల్ ఆఫీస్‌కి వచ్చి పన్నులు చెల్లించి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రతగా ఉండాలని, అలాంటి తప్పుడు ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే పోలీసులకి సమాచారం అందించాలన్నారు.

## ప్రిన్సిపాల్‌ను సత్కరించిన ఆకుల స్వామి వివేక్ పటేల్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అనుముల పోశయ్యను బీసీ సంఘం జాతీయ నాయకులు విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ సత్కరించారు. గురువారం ఆకుల స్వామి వివేక్ పటేల్‌తో పాటు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, సంజీవలతో కలిసి ప్రిన్సిపాల్ పోచయ్యను మోడల్ స్కూల్లో కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ విద్యార్థులను అన్ని రంగాలలో చూడాలని ఈ ఏడాది మరింత మంది విద్యార్థులు మోడల్ స్కూల్లో చేరే విధంగా కృషి చేయాలని కోరారు.



## క్లౌడ్ కంప్యూటింగ్ విభాగంలో డాక్టరేటు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఇన్వెస్టిగేటింగ్ ది పొటెన్షియల్ అఫ్ బ్లాక్ చైన్ టెక్నాలజీ ఇన్ ఎంజ్యూరింగ్ డాటా ఇంటిగ్రిటీ అండ్ సెక్యూరిటీ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ అంశంలో పెద్దపల్లి వాసికి డాక్టరేటు దక్కింది. జిల్లాకేంద్రంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫేసరుగా విధులు నిర్వర్తిస్తున్న కొంతం శ్రీధర్ హర్యానా రాష్ట్రంలోని నీలం యూనివర్సిటి నుండి డాక్టరేటును అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, అనేక యేళ్ళుగా సదరు అంశంలో పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. తన కష్టానికి తగిన గుర్తింపు రావడం ఆనందంగా ఉందని శ్రీధర్ అన్నారు.

## నేడు భూభారతిపై అవగాహన సదస్సు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

నేడు పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి ఆర్ఆర్ గార్డెన్‌లో భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హాజరవుతున్నట్లు తెలిపారు. కావున రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# సామాజిక "ఆడిట్"లో బయటపడిన "అవినీతి అక్రమాలు"

- ఒకే ఇంట్లో రెండు జాబ్ కార్డులు - రుద్రారం లో క్యాష్ బుక్ లేకుండా మెయింటెనెన్స్
- వందలాది మొక్కలు ఎండిపోయాయని వెల్లడి - మస్టర్ లో కూలీలసంతకం లేకుండా డబ్బులు డ్రా
- అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదు.
- నోటీసులు ఇచ్చిన 15 రోజుల్లో వివరణ ఇవ్వాలి, లేదంటే జరిమానా తప్పదు
- డి ఆర్ డి ఓ వేణుమాధవ్

**సూర్య, రామడుగు**

రామడుగు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రంజాన్ శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ వేణు మాధవ్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. సామాజిక తనిఖీలు చేసిన సిబ్బంది రామడుగు మండలంలోని అన్ని గ్రామాలలో జరిగిన ఈజీఎస్ పనులపై క్షేత్రస్థాయి అధికారులు చేపట్టిన అభివృద్ధి పనులు బిల్లుల చెల్లింపులపై సామాజిక తనిఖీల బృందం జిల్లా స్థాయి అధికారుల ముందు ప్రజా వేదికలో చదువుతూ వినిపించారు. ఈ సందర్భంగా లక్ష్మీపూర్‌లో మాస్టర్లో సంతకం లేకుండా 9600 డబ్బులు డ్రా చేశారని తేలింది. భార్య స్థానంలో భర్త ఉపాధి హామీ పని చేసినట్లు చేశారని తేలింది. లక్ష్మీపూర్




రుద్రారం కొక్కరకుంటతో పాటు పలు గ్రామాలలో వందలాది మొక్కలు ఎండిపోయాయని బృందం తనిఖీలో వెల్లడైంది. రుద్రారం గ్రామంలో వర్క్ ఫైల్ లేకుండా పని జరిగిన ప్రదేశంలో ఫోటోలు తీయలేదని నివేదికలో వెల్లడించారు. గతంలో పనిచేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్ క్యాష్ బుక్ ఇవ్వలేదని దీంతో ఇప్పటి వరకు క్యాష్ బుక్ లేకుండా మెయింటెనెన్స్ చేస్తున్నారని నివేదిక బృందం తెలిపింది. అలాగే ఒకే కుటుంబంలో భార్యాభర్తలకు ఇద్దరికీ ఉపాధి కార్డు ఇచ్చినట్లు తేలింది. పశువుల పాకకు తెల్ల సున్నం వేయకుండా వేసినట్లు డబ్బులు డ్రా చేసుకున్నట్లు నివేదికలో వెల్లడైంది. దీంతోపాటు మండలంలోని వెదిర, వెలిచాలతో పాటు పలు గ్రామాలలో పలు పనులు చేయకుండా చేసినట్లు తదితర కారణాలతో అవినీతి అక్రమాలు జరిగినట్లు సామాజిక బృందం సభ్యులు జిల్లా స్థాయి అధికారుల ముందు ఉంచారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ వేణుమాధవ్ మాట్లాడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడిన క్షేత్రస్థాయి సిబ్బంది 15 రోజుల్లోగా సరైన వివరణ ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతోపాటు ఎండిపోయిన మొక్కలకు బాధ్యులను చేస్తూ రికవరీ తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ కిరణ్ ఏపీ డి కృష్ణ డిఎల్పిఓ క్వాలిటీ అధికారి ఏవివో వెంకటేశ్వర్ రెడ్డి ఏపీవో రాధ ఏఈ సుమన్ ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పి.హెచ్.సి ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం

**సూర్య, ఇల్లందకుంట**

ప్రపంచ మలేరియా దినం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మలేరియా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం, మలేరియా నివారణ, మరణాల సంఖ్యను తగ్గించడం, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నామని, "మలేరియా ప్లాస్మోడియం" అనే పరాన్నజీవి ద్వారా మలేరియా వస్తుందని, ఆడ అనాఫిలస్ దోమ కుట్టడము ద్వారా ఈ మలేరియా వ్యాధి వస్తుందని తెలిపారు. దోమలకు సంబంధించిన లార్వాలు నీటి వనరులలో పెరుగుతాయని, గుడ్డు నుండి దోమ తయారు కావడానికి దాదాపుగా 9 నుంచి 10 రోజుల పాటు లార్వాదశలో నీటిలో పెరుగుతుంది కాబట్టి ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించడం వలన దోమలు వృద్ధి చెందకుండా నిర్మూలించ



వచ్చన్నారు. కావున ఇంటి పరిసర ప్రాంతాలలో కూలర్లు, డ్రమ్ములు, పాత టైర్లు మొదలగు వాటిలో నీటి నిల్వలు లేకుండా చూడటం, ప్రతివారం తప్పకుండా నీటిని పూర్తిగా తీసివేసి శుభ్రం చేసుకోవడం ద్వారా దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకొనడము వలన మలేరియా వ్యాధి రాకుండా అరికట్టవచ్చని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఫార్మసీ స్టోర్ లోని వేసవి కాలానికి సంబంధించి సరిపోయే విధంగా మందుల నిల్వలను, లేబరేటరీ, ఎన్సీడీ క్లినిక్‌లను సందర్శించి రక్తపోటు దయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డు పరిశీలించారు. అక్కడికి వచ్చిన రోగులను వారికి అందుతున్న సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేబర్ రూమ్ ని సందర్శించి కలెక్టర్ సూచనల మేరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి కానుపులన్నీ గవర్నమెంట్ నార్మల్ డెలివరీల కొరకు ప్రోత్సహించి, సిజేరియన్ డెలివరీల పర్సంటేజీ తగ్గించాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని నార్మల్ డెలివరీలను పెంచాలన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపును సందర్శించారు. అవుట్ రీచ్ కేంద్రాలలో కూడా ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికీ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికీ స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీలో ఇల్లందకుంట వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కళ్యాణ్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సూపర్వైజర్ స్టాఫ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో వరి పంట దగ్ధం

- కంటతడి పెట్టిన కౌలు రైతు రమేష్ కుటుంబ సభ్యులు
- బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 50వేల రూపాయల విలువచేసే వరి పంట దగ్ధమైనట్లు బాధిత కౌలురైతు పోతుల రమేష్ కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. ఈ సందర్భంగా రైతు రమేష్ మాట్లాడుతూ బొమ్మనపల్లి గ్రామానికి చెందిన సుకోషి రాజయ్య,రవీందర్ లకు చెందిన రెండున్నర ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అప్పులు చేసి పంట సాగు చేశానని చెప్పారు. రాత్రనక పగలనక కష్టపడి సాగునీటిని పొదుపు చేస్తూ పంటను పండించానని,పంట కోసేందుకు హార్వెస్టర్‌తో వెళ్ళగా అగ్నిప్రమాదానికి గురై పంట కాలిపోయిందని గుండెలు విలిసేలా రైతు రోదించారు. కోసేందుకు సిద్ధంగా ఉన్న 20గుంటల సీడ్ వరి,కోసి పక్కన పెట్టిన వరి కాలిపోయిందని తీవ్ర కన్నీరు మున్నీరుగా విలపించారు. అగ్ని ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కానుగంటి సత్యనారాయణ రెడ్డి, బద్దిపడగ మల్లికార్జున్ రెడ్డి,సుకోషి సమ్మయ్యలు మండుటెండలో అక్కడికి వెళ్లి బాధిత రైతు కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి బాధిత రైతు రమేష్‌ను ఆదుకునేలా తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. మండల ఆర్ ఐ అరుణ్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి అఖిల బాధిత రైతు పొలం వద్దకు వెళ్లి కాలిపోయిన పంటను పరిశీలించి రైతుకు భరోసా కల్పించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేసి పేదకౌలు రైతుకు న్యాయం చేయాలని తోటి రైతులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు మరల పునరావృత్తం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బొమ్మనపల్లి, రేకొండ గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ముందస్తు బడిబాట

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో ఎంపి యుపిఎస్ పాఠశాల నందు ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శోభ రాణి హాజరై ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమమైన ఉపాధ్యాయులచే బోధించే విద్యను గ్రామస్తులు సద్విని



యోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్ వాడి టీచర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు బడిబాట కార్యక్రమంలో పాల్గొని 25 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం జరిగింది.

# కొబ్బరికాయల వేలంపాట కైవసం

- 40వేలకు కైవాసం చేసుకున్న గండె అనిల్

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మే నెలలో జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కొబ్బరికాయల సీల్డ్ టెండర్ కం. బహిరంగ వేలం పాటను సుందరగిరి గ్రామానికి చెందిన గందే అనిల్ కుమార్ 40వేల రూపాయలకు కైవసం చేసుకున్నట్లు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ,ఈవో కొండపర్తి రాజకుమార్ తెలిపారు. జాతర సందర్భంగా భక్తులు కొట్టే కొబ్బరి ముక్కలను ప్రోగు చేసుకునే హక్కును ఓదెల మండలానికి చెందిన పరుశురాములు అనే గుత్తేదారు 6వేలకు కైవసం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతు శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను మే 8నుండి 16వరకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ టెండర్ మే ఒకటి నుండి 31వరకు అమలులో ఉంటుందని, స్వామివారి భక్తులు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం నరసింహ చార్యులు,శేషం నవీన్ అచార్యులు,ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత శ్రీనివాస్, భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి పిరికిపంద చర్య

**సూర్య, హుజురాబాద్**



జమ్మూ-కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని, ఈ దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని, బిజెపి సీనియర్ నాయకులు కాశెట్టి కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న దేశంలో అలజడులను సృష్టించేందుకు ఉగ్రవాదులు దాడులు చేశారని, ఇది అత్యంత బాధాకరమైందని, అభం శుభం తెలియని అమాయక ప్రజలు ఉగ్రదాడులకు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేసిన ఉగ్రవాదులను వదిలిపెట్టవద్దని, మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ దుర్ఘటనకు పాల్పడిన పాకిస్తాన్ మూల్యం చెల్లించకోక తప్పదని మండిపడ్డారు. పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం క్షమించరాని నేరమన్నారు. కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకొని ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించాలి

- మాజీ మేయర్ రవీందర్ సింగ్

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ నగర పరిధిలో వివిధ క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించా లని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కోరినారు. శుక్రవారం నగర పాలక సంస్థ కమిషనర్‌ను కలసి వినతి పత్రం అందించి తగు చర్య తీసుకోవాల్సిందిగా కోరినారు తాను మేయర్గా ఉన్న సమయంలో 2017 సంవత్సరంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని బాల బాలికలు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని శారీరక పరిరక్షణతో పాటు వారిలో అంతర్గతంగా దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసుకునే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభించగా అదే స్ఫూర్తితో ప్రతి సంవత్సరం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి ఉచితంగా గ్రుడ్డు, పాలు. బనానా. న్యూట్రీషియస్ ఫుడ్ అందించడం జరిగిందని తెలిపారు. నిరుపేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలు నిర్వహించి పిల్లలను ఉత్సాహంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకొని వెంటనే శిక్షణ శిబిరాలు నిర్వహించాలని కోరినారు. స్థాని క అంబేద్కర్ స్టేడియంలో స్మార్ట్ సిటీ పనుల కింద కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి క్రీడా మైదానాలు రూపొందించిన కానీ నేడు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుటకు ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోకపోవడం విచారక రమని ఆవేదన వ్యక్తపరిచారు అదే మాదిరిగా గత సంవత్సరంలో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించిన కోచులకు గౌరవ వేతనం కూడా అందించాలని కోరినారు.

# సమ్మర్ క్యాంపును వినియోగించుకోండి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పలు అంశాలపై ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమాన్ని 20 రోజులపాటు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు వివిధ క్రీడల్లో చక్కగా రాణించాలని సూచించారు. ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న వేసవి శిక్షణ తరగతులపై శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వేసవి శిక్షణ శిబిరాలకు సంబంధించి పలు అంశాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ సోమవారం నుంచి కరీంనగర్ లోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఎంపిక చేసిన 10 ప్రైవేటు పాఠశాలల్లో 20 అంశాలపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్లోనీ బాల భవన్, అంబేద్కర్



స్టేడియం, సప్తగిరి కాలనీలోని కేజీబీవీ స్కూలు, మంకమ్మతోటలోని గర్ల్స్ హై స్కూల్తో పాటు ఎంపిక చేసిన పది ప్రైవేటు పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, వాటి బారిన పడి ఇబ్బందులు తెచ్చుకోవద్దని సూచించారు. అదే విధంగా విద్యార్థులు జీవనశైలిలో భాగంగా ప్రతిరోజు పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని, తద్వారా పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. పుస్తకాలను చదవడంతో పాటు రాయడం అలవర్చుకోవాలని తద్వారా రైటింగ్ స్కిల్స్ పెంపొందించుకోవచ్చని సూచించారు. వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులు సెల్ఫోన్లకు సెలవు పెట్టి చదవడం రాయడంపై అత్యధికంగా దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. 20 రోజులపాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇస్తున్న ఉచిత శిక్షణ శిబిరంలో ఎంపిక చేసిన ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా సంస్థల నిర్వాహకులు స్నాక్స్ అందించేందుకు ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యున్నతికి సహకారం అందిస్తున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్విమ్మింగ్, స్పెల్ బి, క్రియేటివ్ రైటింగ్, అబాకస్, వాలీబాల్, బుక్ రివ్యూ, యాక్టింగ్, పెయింటింగు, క్విజ్, డ్యాన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్, బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ అండ్ ఫోటోషాప్తో పాటు మొత్తం 27 అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ తరగతులను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఈవో జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి, ప్రైవేట్ విద్యా సంస్థల ప్రతినిధులు శేఖర్ రావు, రామారావు, హనుమంతరావు, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "పేదరికం"లో మెరిసిన ఆణిముత్యం "బోగ శ్రీజ"

## - రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన బోగ శ్రీజ - 25000 చెక్కు అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
## - భవిష్యత్తులో చదువు కోసం అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య రామడుగు**

"ప్రతిభ"కు "పేదరికం" అడ్డు కాదు అని నిరూపించింది భోగ శ్రీజ.. వివరాలలోకి వెళితే రామడుగు మండలం మోతే గ్రామానికి చెందిన భోగ వీరేశం వసంత దంపతుల కుమార్తె భోగ శ్రీజ.. రామడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సీఈసీ పూర్తి చేసింది.. ఈనెల 22న ఇంటర్మీడియట్ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ఫలితాలలో సిఈసి విభాగంలో 1000 మార్కులకు గాను 994 అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించింది.. భోగ శ్రీజ తండ్రి వీరేశం గ్రామాలలో తిరుగుతూ బట్టల వ్యాపారం చేస్తుంటాడు. తల్లి ఇంట్లోనే ఉంటూ బీడీలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో కుమార్తెను ప్రభుత్వ మోడల్ జూనియర్ కళాశాలలో చేర్పించి చదివిస్తున్నారు. అత్యధిక మార్కులు సాధించిన శ్రీజను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేకంగా అభినందించి ఎమ్మెల్యే సతీమణి రూపా దేవి ట్రస్టు ద్వారా 25000 చెక్కును అందించి



శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో నీవు ఏమి అవుదామని అనుకుంటున్నావు అని ఎమ్మెల్యే సత్యం విద్యార్థిని అడిగారు. దీంతో భవిష్యత్తులో నేను ఐఏఎస్ కావాలని అనుకుంటున్నానని శ్రీజ చెప్పింది. దీంతో వెంటనే భవిష్యత్తులో నీ చదువుకు ఖర్చులు నేనే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం ఆర్థిక సాయం చేసి భవిష్యత్తులో నాకు అండగా ఉంటానని హామీ ఇచ్చినందుకు శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. నిరుపేద కుటుంబం అయినప్పటికీ ప్రతిభ ఉంటే పేదరికం అడ్డు కాదు అని నిరూపించింది శ్రీజ. మరి మనందరం కూడా శ్రీజను అభినందించాల్సిందే.

# శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా కాలేజీ డే వేడుకలు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ పట్టణం మంకమ్మతోటలోని శ్రీ చైతన్య డిగ్రీ, పీజీ కళాశాలల కాలేజీ డే వేడుకలు శుక్రవారం నాడు రేకుర్తిలోని శుభం గార్డెన్స్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు,నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య





అతిథిగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో తమ కళాశాల నాణ్యమైన విద్య బోధననే లక్ష్యంగా అంచలంచెలుగా ఎదిగి ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతూ, విద్యార్థులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎందరో శ్రీ చైతన్య డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ ఫలితాల్లో అగ్రస్థానంలో ఉండడంతో పాటు, బహుళ జాతి సంస్థలకు, ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికవడమే దీనికి నిద ర్శనం అన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే, విద్యతో పాటు క్రమ శిక్షణ, నైతిక విలువలు చాలా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలో ప్రిన్సిపాల్స్ డా ఎల్ శ్రీనివాస్, డా వి స్వర్ణలత వైస్ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణారెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**సూర్య, వీణవంక**




జమ్మూ కాశ్మీర్లో పర్యటకులపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని బిజెపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి వీణవంక మండల కేంద్రంలో విదేశీయులు, పర్యాటకులు మృతి చెందడం పట్ల నాయకులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, డాక్టర్ నరసింహ రాజు, మాజీ డైరెక్టర్ పెద్ది మల్లారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా ర్యాలీ

**సూర్య, హుజురాబాద్**




ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలే రియా వ్యాధి వ్యాప్తికి కారణమైన వాటి పట్ల అప్రమత్తంగా ప్రజలు ఉండా లని బస్తీ దవఖాన వైద్యాధికారి డాక్టర్ జరీనా అన్నారు. దోమ కాటుకు దూరంగా ఉండాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చెల్పూర్ పి. హెచ్.సి ఆధ్వర్యంలో శుక్రవారం మలేరియా దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

## చెల్పూర్ పి.హెచ్.సిని డిఎం హెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ పి. హెచ్.సిని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిక రికార్డులను పరిశీలించి, ఫార్మసీ స్టోర్ లోని వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు, డయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డు పరిశీలించారు. అక్కడికి వచ్చిన రోగులకు వారికి అందుతున్న సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేబర్ రూమ్ని సందర్శించి కలెక్టర్ సూచనల మేరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి కాన్పులన్ని గవర్నమెంట్ నార్మల్ డెలివరీల కొరకు ప్రోత్సహించి సిజేరియన్ డెలివరీల పర్సంటేజీ తగ్గించాలన్నారు. దీని కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని నార్మల్ డెలివరీలను పెంచాలని అన్నారు. అవుట్ రీచ్ కేంద్రాలలో ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికి ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికి స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ తనిఖీల్లో చెల్పూరు వైద్యాధికారి డాక్టర్ మధు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బిజెపి జిల్లా అధ్యక్షుని పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన మండల బిజెపి నేత, మాజీ సర్పంచ్ మారముల్ల కొమురయ్య తల్లి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి మండల బిజెపి నేతలతో కలిసి వల్భాపూర్ గ్రామానికి చేరుకొని మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఇదిలా ఉండగా మండలంలోని లస్మక్కపల్లి మాజీ ఉప సర్పంచ్ మేకల సమ్మిరెడ్డి గత పది రోజుల క్రితం మృతి చెందగా సమాచారం అందుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డి ఆ గ్రామానికి చేరుకొని మృతుని చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ మండల అధ్యక్షుడు రామిడి ఆది రెడ్డి, సీనియర్ నేత మాజీ విండో చైర్మన్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ విజయ శ్రీనివాస్, నేతలు ఉడుత కుమార్, ఈదునూరి కుమార్, సమ్మి రెడ్డి, మల్లు శంకర్, శ్రీనివాస్ తో పాటు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సీపీఐ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య, కరీంనగర్**



ఉగ్రవాద సంస్థలను తుద ముట్టించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తా వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,కిన్నెర మల్లవ్వ, పిట్టల సమ్మయ్య, బీర్ల పద్మ,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బ్రామండ్ల పెల్లి యుగేందర్,బోనగిరి మహేందర్, నలువాల సదానందం,సాయవేణి రాయమల్లు,నాయకులు గామినేని సత్యం,పిట్టల శ్రీనివాస్,కొట్టే అంజలి, భారతి, తంగెళ్ళ సంపత్,నల్లగొండ శ్రీనివాస్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధగా మారిన చిన్నారికి తల్లి స్నేహితుల భరోసా

**సూర్య, చొప్పదండి**



లక్షెట్టిపేట మండలం దొనబండ గ్రామానికి చెందిన పరాంకుశం శారద (కాట్నపల్లి ఆడబిడ్డ) అనారోగ్యంతో మృతి చెందగా కూతురు అనాథగా మారింది. సమాచారం తెలుసుకున్న శారదతో కలిసి 10వ తరగతి వరకు కాట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2003-04 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు చిన్నారికి అండగా నిలిచారు. స్నేహితులు అందరు కలిసి 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. చిన్నారికి అండగా నిలిచిన శారద స్నేహితులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదలకు మొదటి విడతలో
# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

**- నాలుగు విడతలలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, నాలుగు విడతలుగా లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇల్లును పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నమూనాను మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయం ఆవరణలో నిర్మించామని, మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం గురించి అవసరమైన సలహాలు మరియు మేస్త్రి లకు జిల్లా లోని నాక్ సెంటర్ ద్వారా పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తున్నామన్నారు.ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలకు మొదటి విడతలు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ఆధారంగా తుది లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.మొదటి విడతలో సొంత జాగా ఉండి సొంత ఇల్లు లేని అత్యంత నిరుపేదలకు, కుటుంబానికి ఒక ఇల్లు మాత్రమే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇంటి నిర్మాణంలో కూడా ప్రతి దశలో లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక , ఇతర సామాగ్రి ఎక్కడా లోటు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండలాల్లో ఎంపిక చేసిన



పైలట్ గ్రామాలలో గ్రౌండింగ్ పూర్తి చేసి బేస్మెంట్ వరకు నిర్మించిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి లక్ష రూపాయల ఆర్థిక సహాయం కూడా అందిందన్నారు. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాలో 168 లబ్ధి దారులు బేసిమెంట్ నిర్మాణం చేసిన లబ్ధి దారులను ప్రతిపాదించగా ప్రభుత్వం నుండి 100 మంది లబ్ధి దారులకు ఒక్కరికి 1 లక్ష రూపాయల చొప్పున జిల్లాకు 1 కోటి రూపాయలు విడుదల అయ్యాయని, మిగతా లబ్ధి దారులు పనులు ప్రారంభించాలని తెలిపారు.ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రజలు ప్రభుత్వం అందించే 5 లక్షల రూపాయలలో నాణ్యమైన ఇంటి నిర్మాణం చేసుకోవాలని, పేదలు ఇంటి నిర్మాణాన్ని కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

**గత 10 ఏళ్లలో ఒక్క ఇల్లు మంజూరు చేయలేదు.**

**- ఎమ్మెల్యే విజయ రమణారావు.**

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అందించాలని లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని , ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కట్టించామని . ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగుల తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు.పేదలకు 4 విడత లలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికీలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు , ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 20 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.గంగయ్య,ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్ జగదీశ్వర్ రావు, ఎంపీడీఓ పూర్ణచంద్రరావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాదయ్య,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

---

# వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడు అరెస్ట్

**- కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

వరుస దొంగతనాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రాపర్టీ అఫెండర్‌ను అరెస్టు చేశామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం నిందితుడు వరంగల్ జిల్లా నర్సంపేట మండలం అశోక్ నగర్ కి చెందిన సూర రవి గతంలో కూడా అనేక దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు.ఈ నెల 13వ తేదీన రాత్రి సప్తగిరి కాలనీలో ఒక ఇంటిలో చొరబడి నగదు, బంగారు ఆభరణాలు దొంగిలించాడు. అనంతరం వాటిని విజయవాడలో అమ్మేసి జల్సాలు చేశాడు. డబ్బులు అయిపోవడంతో కరీంనగర్‌లోని తన బావ ఇంట్లో దాచిన బంగారాన్ని అమ్మేందుకు మళ్లీ కరీంనగర్ వచ్చాడు.శుక్రవారం పద్మనగర్ చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అతడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి రెండు బంగారు బిస్కెట్లు, కత్తిరించిన బంగారు కడ్డీలు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం బరువు సుమారు 105 గ్రాములు ఉంటుందని పోలీసులు తెలిపారు.నిందితుడిని విచారించగా నేరం అంగీకరించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.నిందితుడిని




పట్టుకొనుటలో కృషి చేసిన ఎస్సై ఏ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ సురేంద్రపాల్ సింగ్ , పోలీస్ కానిస్టేబుళ్లు జి రవీందర్ సాయి దీప్ , అవినాష్ , మల్లయ్య , సాయికిరణ్ లను పోలీసు కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

---

## వీడని గజ సింగవరం మరణాల మిస్టరీ...!

**- అసలేం జరిగింది..? - అంతు చిక్కని మరణాలు.**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో గురువారం రాత్రి జరిగిన మరణాల మిస్టరీ ఇంకా వీడలేదు. ఈ మరణాలకు కారణం ఏంటనే చర్చ జరుగుతోంది. ఉల్లి శ్రీకాంత్ అనే వ్యక్తి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం, అదే ఇంట్లో రేఖా అనే మహిళ అనుమానాస్పదంగా మృతి చెందడంతో గజ సింగవరం గ్రామంలో కలకలం రేపింది. శ్రీకాంత్ ఇంటిదగ్గర లోనే రేఖ ఇల్లు ఉన్నప్పటికీ అసలు రేఖ శ్రీకాంత్ ఇంటికి ఎందుకు వచ్చిందని అంతుచిక్కడం లేదు. రేఖ ఏదైనా పనిమీద శ్రీకాంత్ ఇంటికి వెళ్లి ఉంటే శ్రీకాంత్ ఇంట్లో శవం గా పడి ఉండడం ఏంటని ప్రశ్న సర్వత్ర వ్యక్తం అవుతుంది. గురువారం రేఖ ఉపాధి హామీ పనులకు వెళ్లి వచ్చింది. ఇంటి నుండి మధ్యాహ్నం వెళ్ళిన రేఖ శ్రీకాంత్ ఇంట్లో శవమై కనిపించింది. రేఖ భర్త బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లాడు ఘటన తెలియడంతో శుక్రవారం ఉదయమే ఇంటికి వచ్చాడు. భార్య రేఖ మరణంతో మహేష్ శోకసముద్రంలో మునిగిపోయాడు. ఈ ఘటన చేదనలో పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. ఫోరెన్సి ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా నిజ నిజాలు బయటకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. రేఖ బంధువుల ఫిర్యాదు ఆధారంగా కూడా వాస్తవాలు తెలిసే అవకాశాలు ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు.

---




## పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి బాధాకరం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

జమ్ము కశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి బాధాకరం అని, ఉగ్ర దాడిని ముక్త కంఠంతో ఖండిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అంబేద్కర్ చౌరస్తా నుండి మహంకాళి చౌరస్తా వరకు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నానని అన్నారు. దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని రాజరాజేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఉగ్ర దాడులతో చాలా దేశాలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనగడ సాధించ లేదన్నారు. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించిన ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను,ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాతి మొత్తం ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని వారి సంస్థను మట్టుబెట్టాలని పేర్కొన్నారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలని కోరుతు,మృతుల కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## వడదెబ్బతో జీప్ డ్రైవర్ వెంకన్న మృతి

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసముంటున్న జీబు డ్రైవర్ వోల్లాల వెంకన్న కొంతకాలంగా అనారోగ్యముతో బాధపడుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు మండుటెండలు ఎక్కువ అవడంతో వడదెబ్బకు గురై శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు.అతనికి భార్య ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ యజమాని అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబం అంధకారంలో చేరింది. ఆరోగ్యం కోలుకుంటున్న తరుణంలో వడదెబ్బతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. నిరుపేద అయిన డ్రైవర్ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## శుక్రవారం సభ, ఆరోగ్య మహిళా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

**సూర్య, ఇల్లందకుంట**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఇల్లందకుంట మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన శుక్రవారం సభ, ఆరోగ్య మహిళా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మహిళా, ఎన్.సి.డి కార్యక్రమాలపై కలెక్టర్ విలువైన సూచనలు అందించారు. ప్రతి మహిళ మంగళవారం, శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇల్లందకుంటలో జరిగే ఆరోగ్య మహిళ ప్రోగ్రాంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి మహిళా తన ఆరోగ్య స్థితిగతులను పరీక్షించు కోవాలన్నారు. ప్రాథమిక స్థాయిలోనే వైద్య పరీక్షలు చేయించుకొని పూర్తిస్థాయిలో వాటిని నయం చేసుకోవాలని చెప్పారు. అవసరమైతే జిల్లా ఆసుపత్రులకు రిఫరల్ చేయబడుతుందని, అక్కడ ఉన్నత స్థాయి వైద్యులతో పూర్తిస్థాయిలో వైద్యం అందించ బడుతుందని చెప్పారు. బీపీ షుగర్ కు సంబంధించిన పూర్తి మాత్రలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, డి.డబ్ల్యు.ఓ సరస్వతి, మండల వైద్యాధికారి డాక్టర్ తులసిదాస్, పల్లె దవాఖాన వైద్యులు కళ్యాణ్, హిమజ ప్రతాప్, శ్యామల, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్లీజ్ నా ఏరియాకు పేరు (నామకరణం ) పెట్టండి...

# ఏఅలుగునూరు...!

- అలుగునూరులో నా పేరేంటి..?
- అలుగునూర్ మే మేరే నామ్ క్యా హై?
- వాట్ ఇస్ మై నేమ్ ఇన్ అలుగునూర్...!?
- గూగుల్ లో సెర్చ్ చేసిన నా అడ్రస్ దొరకదు..! లైవ్ లొకేషన్ పెట్టిన గమ్యస్థానానికి చేరుకోలేరు..!!
- నా ఏరియాకు గుర్తింపు....పేరు లేక 40 ఏళ్లయింది..!నేనేం పాపం చేశా!!...నా బాధను ఎవరికి చెప్పుకోవాలి..!?

**సూర్య కరీంనగర్**


**(కరీంనగర్ -హైదరాబాద్ ప్రధాన రహదారిలో నగరపాలక సంస్థ కు ముఖ ద్వారంగా అలుగునూర్ పరిధిలోని 8వ డివిజన్లో40 ఏళ్లుగా కనీస చిరునామా, గుర్తింపు, పేరు లేని ఏరియా వింత పరిస్థితి పై ప్రత్యేక (ఆత్మ) కథనం ...**


మానేరు డ్యాం పరివాహక ప్రాంతంలో అలుగు పుట్టిందని అలుగునూర్ నామకరణం చేశారు. ఏటేటా విస్తరించిన అల్గునూరులో కొత్త కొత్త వాడలు, ప్రాంతాలు పుడితే వాటికి నామకరణం చేశారు. అదే అలుగున ూరులో ఉన్న నాకు నామకరణం చేయలే.. నా ఏరియా పేరేంటి..? నాకు గుర్తింపు ఏది..? నేనేం పాపం చేశానని 40 ఏళ్లుగా నాకు పేరు పెట్టలే.. అలుగునూర్ కు మూడు కిలోమీటర్ల దూరంలో, శివారులో నేను పుట్టడమే పాపమా...?ఇప్పటికైతే నా ఏరియా ప్రాంతానికి నిర్దిష్టమైన అధికారిక గుర్తింపు పేరు లేదు..బర్త్ సర్టిఫికెట్ లేదు.. ప్రపంచంలో ఏ అడ్రస్ నైనా తెలుసుకునే గూగుల్ లో కూడా నా చిరునామా దొరకదు. లైవ్ లొకేషన్ పెట్టిన నా ఏరియా గమ్యస్థానానికి చేరుకోలేరు. ప్రస్తుతానికైతే నా ఏరియా లొకాలిటీ , ప్రాంతాన్ని గుర్తించాలంటే ...నా ల్యాండ్ మార్క్ .. ఎస్సారెస్పీ కార్యాలయాలు, టీచర్ ట్రైనింగ్ సెంటర్ (డైట్), మహిళా ప్రాంగణం, పెయింట్ అకౌంట్ ఆఫీస్, అల్గునూరు సబ్ స్టేషన్, మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, ఎల్ఎండి కాలనీకి దగ్గర, డ్యాం కింద చేపల అమ్మే ప్రాంతం, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ కమాన్ , ఈనాడు ఆఫీసు దాటిన తర్వాత వచ్చే డ్యాం కాల్వ కింది ప్రాంతమని ఇన్ని అడ్రస్ లు చెప్తేనే నా జాడ తెలుసుకోవచ్చు. అసలు 40 ఏళ్లుగా నాకు పేరు లేక గుర్తింపు లేక పడుతున్న వ్యథ, ఆవేదన ను తెలుసుకోవాలంటే నా ఏరియా స్టోరీ మొత్తం మీరు చదవాల్సిందే...

నాలుగు దశాబ్దాల కింద లోయర్ మానే డ్యాం కింద జీవనోపాధి పొందుతున్న కొంతమంది మత్స్యకారులకు అప్పటి ఎమ్మెల్యే జగపతిరావు ఇంటి స్థలాల పట్టాలిచ్చి, అక్కడి ప్రాంతానికి కేశవ నగర్ అని పేరు పెట్టారు. ఆ కేశవ నగర్ పేరు వివాదాస్పదమైంది. ఆ పేరుతో పెట్టిన శిలాఫలకం ధ్వంసమైంది. ఆ కేశవ నగర్ ని ప్రస్తుతానికైతే ఫిషర్ మెన్ కాలనీ , చేపల కాలనీ గా పిలుచుకుంటున్నారు. ఇక్కడే స్థానికంగా ఉంటూ జీవనోపాధి పొందుతున్న కొంతమంది తమిళు లకు ప్రభుత్వ ఇళ్ల పట్టాలిస్తే అక్కడి ప్రజలు ఆ ఏరియాకు తమిళ కాలనీ ని అని పేరు పెట్టుకున్నారు. ఆపై నా ఏరియాలో కొత్తగా ప్లాట్ల వెంచర్లు వచ్చాయి. ఎస్సారెస్పీ విశ్రాంతఉద్యోగులు, ఇతరత్రా ప్రజలు భూములు ప్లాట్లు కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. దీంతో ఏరియా విస్తరించింది... వాడలు పెరిగాయి. మొదట్లో "సంగం గడ్డ". , చర్లపురం ఏరియా పేర్లతోపిల ుచుకునేవారు.. వాడలకు ఏదో ఒక పేరు ఉండాలనే ఆలోచనతో... ఆయా ఏరియాల్లో వాడల్లో ఉండే ప్రజలు, కొంతమంది స్థానిక నాయకుల ఆలోచనలతో అడ్రస్సు ,చిరునామా గుర్తింపు కోసం వాడలకు పేర్లు పెట్టారు . అవే వినాయక నగర్, చేపల కాలనీ, కాకతీయ కాలనీ, ఆదర్శనగర్, తమిళకాలనీ, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ, శ్రీ వెంకటేశ్వర కాలనీ... మొత్తంగా అలుగునూర్ లో ఏక నామక రణంతో నన్ను గుర్తించే పేరు లేకపోయిన, నా ఏరియాలో అంతర్గత వాడల్లో ఇన్ని పేర్లు ఉన్నాయని సంబరపడ్డ.. కానీ వాడల్లోని ఇన్ని పేర్లలో దేనికి ఏ పేరుకు అధికారిక గుర్తింపు లేదు. కేవలం ఇక్కడి ప్రభుత్వ పాఠశాల కాకతీయ కాలనీ పేరు మీద ఉంటే, అదే పాఠశాల ప్రాంగణంలో ఉండే అంగన్వాడీ కేంద్రం అలుగునూరు -2 పేరు పై ఉంది. . ఇక్కడి ప్రాంతంలో శంకుస్థాపనలకు ఏ పేరు అవసరమైతే ఆ పేరు పెట్టుకుని మమ అనిపించారు. ఎక్కువ శాతం అలుగునూర్ పేరు మీదనే ప్రారంభోత్సవాలు కానిచ్చేశారు. ఇక్కడి ప్రజల సమస్యలు, ఇబ్బందుల కోసం ఏరియాలోని పేర్లను ఏ అధికారికి, ప్రజా ప్రతినిధులకు తెలియజేసిన కొత్తగా ఈ పేర్లను వింటున్నాము..!.. ఎప్పుడు వినలే..... అలుగునూరు కిందికి వస్తాయా..? అనే దౌర్భాగ్య పరిస్థితి నాది. .. 40 ఏళ్లుగా అలుగునూర్ ప్రాంతానికి శివారులో, మూడు కిలోమీటర్ల దూరంలో.. అనుబంధ ఏరియా కింద ఉన్న నా ప్రాంత అడ్రస్ అంతాగం దరగోళంగా మార్చారు. ఈ ప్రాంతంలో ఉన్న పేర్లన్నీ ఆయా వాడ ప్రజలు గుర్తింపు కోసం





పెట్టుకున్నవే .. నాడు అలుగునూర్ గ్రామానికి అనుబంధంగా , దూర ప్రాంతంలో ఉన్న ఏరియా పేరును పంపించాలని 20 ఏళ్ల కింద ఆనాటి ప్రభుత్వం వివరాలు అందించాలని కోరిన (హ్యాబి టేషన్ విలేజ్ కింద) నా ప్రాంతాన్ని చూపెట్టలే... ఎందుకంటే నాకు నామకరణం లేదు కాబట్టి.. ఆనాడైనా నా ఏరియాకి ఏదో ఒక పేరు పెడితే నేను ఈరోజు తలెత్తుకొని ఉంటుండే... నాకు నామకరణం లేక నష్టం జరిగిందని, ఇక్కడ ఏరియాకు ఏదో ఒక పేరు ఉండాలని నా ఏరియాలోని ఆయా వాడ ప్రజలంతా ఏకతాటికి పైకి వచ్చి నా ప్రాంతానికి ముద్దుగా "మానేరు నగర్ "అని పేరు పెట్టారు. ఇన్నేళ్లుగా జరిగిన నష్టానికి నివారణగా నన్ను ప్రత్యేక గ్రామం కింద గుర్తించి, మానేరు నగర్ నీ ప్రత్యేక గ్రామపంచాయతీ చేయాలని డిమాండ్ ,పోరాటం మొదలైంది. అలుగునూర్ గ్రామపంచాయతీ నుండి మానేరు నగర్ పేరు తో కొత్త గ్రామపంచాయతీ కోసం తీర్మానం చేయించారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రి వరకు మానేరు నగర్ ను అధికారికంగా గుర్తించాలని, ప్రత్యేక గ్రామపంచాయతీ చేయాలని ఎంతో పోరాటం చేశారు. 40 ఏళ్లుగా ఎప్పుడూ లేని విధంగా కరీంనగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిలో "మానేరు నగర్ ' పేరుతో బోర్డులు కూడా పెట్టారు. ఇక నాకు ప్రాణం వచ్చినట్టయింది. ఇక నాకు పేరొచ్చింది, కొత్త గ్రామపంచాయతీ ఏర్పడుతుందని ఆశ





కలిగింది. మానేరు నగర్ పేరిట నా ఏరియా జీవితం ప్రారంభమవుతుందని సంబరపడ్డ.. పేరులేని నా బాధ తీరిపోయింది అనుకున్నా... డామిట్ మళ్లీ కథ అడ్డం తిరిగింది... అలుగునూర్ గ్రామపంచాయతీ మొత్తాన్ని మున్సిపల్ కార్పొరేషన్ లో కలిపేశారు. కార్పొరేషన్ లో కలుపుకోంగనే రోడ్డు మీద ఉన్న బోర్డులు...మానేరు నగర్ పేరు కూడా మాయమైపోయాయి. కరీంనగర్ హైదరాబాద్ ప్రధాన రహదారిలో కరీంనగర్ పట్టణానికి స్వాగతం చెప్పే మొదటి స్థానంలో ఉన్న నా ఏరియాను సుందరంగా ముస్తాబు చేస్తారని మళ్లీ ఆశలు చిగురించాయి. స్వాగత తోరణం, సిటీ బస్ స్టాప్ వస్తాయని ఆశపడ్డ.. ఈ విధంగానైనా నా ఏరియాకు గుర్తింపు వస్తుందని అనుకున్న.. కార్పొరేషన్లు నన్ను కలుపుకొని ఐదు సంవత్సరాలు అయింది. నన్ను గుర్తించండి మహాప్రభో అని.. నాకు పేరు పెట్టండని, ప్రజా ప్రతినిధులు, అధికారులకు మొరపెట్టుకున్నా, వినతి పత్రాలు ఇచ్చిన చలనం లేదు.. 40 ఏళ్లుగా పేరు కోసం , గుర్తింపు కోసం నేను పడుతున్న వ్యధను, ఆవేదనను ఎవరు గుర్తించడం లేదు .. అర్థం చేసుకోవడం లేదు... నన్నెందుకు పట్టించుకోవడం లేదు..నేనేం పాపం చేశానో నాకు అర్థం కావడం లేదు. కరీంనగర్లో అన్ని ప్రాంతాలకు శాశ్వత చిరునామాలు, బోర్డులు , రోడ్డు నంబర్లు పెడుతున్నారు. కరీంనగర్ కు నేను నేడు ముఖద్వారంగా , గడప స్థానంలో ఉన్న నా ఏరియా నగరపాలక సంస్థలో ఉన్నదనే విషయం నేటికీ ఎంతమందికి తెలుసు.. నా ఏరియా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్లో ఉన్నట్టు తెలిపే బోర్డు కూడా కనీసం లేదు..ఇక నన్ను ఎవరు గుర్తిస్తారు..! ఎప్పటికి గుర్తిస్తారు..? 40 ఏళ్లుగా నాకు పేరు లేక గందరగోళ పరిస్థితులు ఎదుర్కొంటున్నాను. ఓటర్ కార్డు, ఆధార్ కార్డులలో చిరునామా గందరగోళం.. ఇక్కడ భూములు కొనుక్కుంటే కేరాఫ్ అడ్రస్ విషయంలో గందరగోళం... ప్రభుత్వ ఏ సర్టిఫికెట్ అవసరం ఉన్న తెలియజేసే అడ్రస్ విషయంలో గందరగోళం... పోస్టల్ , కొరియర్ అడ్రస్ విషయంలో గందరగోళం.. నాకు సరైన చిరునామా , గుర్తింపు అడ్రస్ లేని కారణంగా నా ప్రాంతం పూర్తిగా వెనుకబాటుకు, వివక్షకు గురైంది. దాదాపు 2000 పైచిలుకు జనాభా, 600 నివాస గృహాలు నా ఏరియాలో ఉంటే, ఆ వాడల్లో కనీసం రోడ్లు, డ్రైనేజీలు లేని పరిస్థితి ... తలాపున మానేరు డ్యామ్ ఉన్న గుక్కెడు మంచినీళ్లు తాగలేని దుస్థితి. నా ఏరియాలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఈ ఏరియా సమస్యలు తీరాలంటే ముందు నాకు పేరు ఉండాలి. గుర్తింపు ఉండాలి, ఆ పేరు లేకనే 40 ఏళ్లుగా నష్టపోయా.. ఇకనైనా నాకు నామకరణం చేసి నా బాధకు , నా వింత పరిస్థితికి విముక్తి కల్పించండి...నాకు పేరు పెట్టండి ప్లీజ్... ఆయా వాడ ప్రజలు ఇన్నేళ్లు పెట్టుకున్న ఆయా కాలనీ పేర్లను అధికారికంగా ధ్రువీకరించి, అలుగునూర్ -2 పేరుతోనైనా నన్ను గుర్తించేలా చర్యలు తీసుకోండి...

**ఇట్లు...**
**40 ఏళ్లుగా నామకరణం లేని ఓ ఏరియా...**
**(కరీంనగర్-హైదరాబాద్ రోడ్లో పట్టణ ప్రారంభ మొదటిప్రాంతం)**
**C/0 8వ డివిజన్, అలుగునూర్.**
**కరీంనగర్ నగరపాలక సంస్థ...**



# భూ సమస్యల పరిష్కారం కోసమే “భూభారతి”

**- పెండింగ్ భూ సమస్యలకు భూభారతి తో మోక్షం. - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి భూ అర్ ఆర్ చట్టాన్ని తీసుకొచ్చిందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ దాసరి వేణు తో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు లేడని, గత 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టామన్నారు. భూ భారతి చట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందన్నారు. ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని ఏ తప్పు చేయకుండానే రైతులను అధికారులను ధరిని దోషులుగా నిలబెట్టిందన్నారు, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. భూభారతిలో రైతులు అన్ని స్థాయిలో అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని కోర్టుల చుట్టూ తిరగాల్సిన పని లేదన్నారు.

**- భూభారతితో సమస్యలు పరిష్కారం.**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష. భూ భారతి ఆర్ఆర్ చట్టంలో ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గతంలో ధరణిలోని పొరపాటు సరి చేసేందుకు కలెక్టర్ మీనా ఏ అధికారికి అవకాశం లేదని, ప్రస్తుతం భూ భారతిలో తహసిల్దారు స్థాయిలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు. చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరికపోయాయని చిన్నచిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు ఆర్డీవోలు పరిష్కరించలేని పరిస్థితి ఉండేది అన్నారు గత ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారాలను విభజించడం వల్ల ప్రస్తుతం కొద్దిపాటి దరఖాస్తులు మాత్రమే పరిష్కారం కాకుండా ఉన్నాయని వాటిని కూడా భూభారతిలో త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయి అన్నారు. పెండింగ్లో ఉన్న సాదా బైనామ దరఖాస్తులకు కూడా మోక్షం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , తహసిల్దార్ జగదీశ్వర్ , మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, నాయకులు తులా మనోహర్ రావు, సబ్బని రాజమల్లు, పోచాల సదానందం, మాదాసి సతీష్, డిటి గర్రెపల్లి శంకర్, ఆర్ ఐ లు బండ రాజేందర్, అజీమ్, నిహారిక, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,రైతులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## “ఆటవిడుపు” కోసం “చెరువు” మైదానం..

### ప్రభుత్వ స్థలం లేక చెరువులోనే క్రికెట్ ఆడుతున్న యువత..

**సూర్య రామడుగు**



క్రీడలు యువతకు మానసిక శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయి.. గ్రామీణ ప్రాంతాలలో యువత క్రీడలు ఆడుకునేందుకు కనీసం మైదానాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినప్పటికీ గుండి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలోనే చేయడం గమనార్హం.. దీంతో యువకులకు ఆడుకునేందుకు సరైన స్థలం లేక రామడుగు మండలం గుండి గ్రామంలో బస్టాండ్ పక్కనే ఉన్న చెరువులోనే యువత క్రికెట్ ఆడుతున్న దృశ్యం సూర్య ప్రతినిధికి కెమెరాకు చిక్కింది... ప్రస్తుతం వేసవి కాలం కావడంతో చెరువులో నీరు ఇంకిపోయింది.. దీంతో ఖాళీగా ఉన్న స్థలం మైదానంల ఉండడంతో యువకులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో ఉత్సాహంతో క్రికెట్ ఆడుతూ ఉల్లాసంగా గడుపుతున్నారు.. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం యువత క్రీడల కోసం ప్రత్యేక ఆట మైదానాలను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు..

## క్రొవ్వొత్తులతో ర్యాలీ,శ్రద్ధాంజలి

**సూర్య, ఇల్లంతకుంట**



జమ్మూ, కాశ్మీర్ లోని పహాల్గామ్ లో టూరిస్టైన హిందువులపై దాడి చేసిచంపిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో బస్టాండ్ ఆవరణనుండి వివేకానంద విగ్రహంవరకు, గాలిపల్లి లో స్కూల్ ఆవరణవరకు యువకులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు,వెంటనే వారిపై ప్రతికార చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మృతి చెందిన వారికి ఆత్మ శాంతి కలగాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గాలిపల్లి ఈతరం యూత్ అధ్యక్షులు గోవికారి నరేష్, సభ్యులు, తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచాలి

**- వీణవంక ఎంఈఓ శోభ రాణి**

**సూర్య, వీణవంక**



ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరువ చూపాలని మండల విద్యాధికారి శోభారాణి అన్నారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మందస్తుగా స్వచ్ఛంద బడిబాట కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రాథమిక పాఠశాల చల్లూరు, యుపిఎస్ హిమ్మత్ నగర్, ఉర్దూ మీడియం యుపిఎస్ చల్లూరు, జడ్పీహెచ్ఎస్ చల్లూరు, జడ్పీహెచ్ఎస్ మామిడాలపల్లి, తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లూరు ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులు, మిగతా పాఠశాలల్లో 30 మంది నమోదు అయ్యారని తెలిపారు. ముందస్తు బడిబాట కార్యక్రమం వల్ల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. మిగతా పాఠశాలలో కూడా త్వరలోనే బడిబాట కార్యక్రమం ప్రారంభిస్తాయని అన్నారు. చల్లూరు ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభమైందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సంపత్ కుమార్ చార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల చల్లూరు ప్రధానోపాధ్యాయులు గోలి వసుమతి, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, బాలాజీ, సంధ్యారాణి, యూపీఎస్ హిమ్మత్ నగర్ ఉపాధ్యాయులు గోనె సత్యం, మామిడాల పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రమ, ఉర్దూ మీడియం చల్లూరు ప్రధాన ఉపాధ్యాయులు సభా సమీరా, ఫిర్దౌస్ ఫాతిమా, రవళి, రజిత, వేణు, అంగన్ వాడి లు స్వరూప, లావణ్య, హిమ్మత్ నగర్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులకు వైద్య శిభిరం

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామపంచాయతీ లో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ సాయి కాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమ, నెఫ్రాలజిస్టులు డాక్టర్ కొండల్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏంజలీనా శుక్రవారం వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి పలు సూచనలు చేసి వారి నుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి లు, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజతోత్సవ మహా సభను విజయవంతం చెయ్యాలి.

**- ప్రజలను కోరిన మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం,భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు చిగురుమామిడి మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి అంజయ్య, కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం రోజున నవాబుపేట గ్రామంలో రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో బూటకపు హామీలతో అమలులోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పతనానికి ఈ బహిరంగ సభ నాంది కావాలని, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టడానికి గ్రామ గ్రామాన కార్యకర్తలు కంకణ బద్ధులై, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను వివరిస్తూ ప్రజలను బహిరంగ సభకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల ాధ్యక్షుడు రామోజ్ కృష్ణమాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మకూ బ్ల్ పాషా, నాయకులు శరభంద రెడ్డి, కిష్టారెడ్డి, బోయిని సతీష్, కొక్కిస రవీందర్, ఆగయ్య, కూతురు రాజిరెడ్డి, ఎడెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ వైద్యులు కొవ్వొత్తులతో ర్యాలీ

**సూర్య, హుజురాబాద్:**

కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకుల పై ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ శు క్రవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ, ఉగ్రవాదులను ఏరి వేయడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఉగ్రవాదుల చర్యలను ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్, కోశాధికారి డాక్టర్ తొగరు విద్యాసాగర్, కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ నాగలింగం, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ ఎన్. రమేష్, డాక్టర్ బండి శృతి, డాక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో శు క్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 82 మంది లబ్ధిదారులకు 82,09,512 రూపాయల కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా 118 మంది సీఎం ఆరిఫ్ లబ్ధిదారులకు రూ 32 లక్షల 64, ఐదువందల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పనిచేయని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ జగదీశ్వరరావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ , మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భారీ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగులు భారీ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియా కేకే ఓసీపీ లో 40 టన్నుల క్రేన్‌ను మందమర్రి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రేన్ ప్రారంభంతో కే.కే ఓ.సి ప్రాజెక్టు పనులు మరింత వేగంగా, సమర్థవంతంగా సాగే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా సంప్రదాయ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్.వంశీధర్, ఇంచార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, ఏఐటీయుసి పిట్ సెక్రటరీ మర్రి కుమారస్వామి, మందమర్రి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, ఏఐటియుసి ఇంచార్జ్ ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమీషా అనుచిత వ్యాఖ్యలు సరికాదు

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య, ధర్మపురి** : జై బాపు- జై భీమ్ -జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా శుక్రవారం ధర్మపురి మండలం ధమ్మన్నపేట నుండి రాజారాం వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం పార్లమెంటులో కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వారిని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒక బాధ్యత గల మంత్రి పదవిలో ఉంటూ ఈ విధంగా అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలను




చేయడాన్ని ప్రతి గ్రామ గ్రామాన తెలిపే విధంగా జై బాపు, జై భీం, జై సంవిధాన్ అనే నినాదంతో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తాను ఒక ఎమ్మెల్యేగా, విప్ హోదాలో కొనసాగుతున్నానంటే దానికి అంబేద్కర్ పెట్టిన భిక్ష అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించాలని, అంబేద్కర్ కల్పించిన హక్కులను కాపాడాలనే ఉద్దేశ్యంతో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేపట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కుల మత భేదం లేకుండా ఎలాంటి వర్గాలకు తావు లేకుండా పార్టీని ముందుకు నడిపించడం జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనమన్నారు. రాజ్యాంగం ఆవశ్యకతలను ప్రజలకు వివరించడమే ముఖ్య లక్ష్యమని అన్నారు. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనబట్ల దినేష్ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు కుంట సుధాకర్, రఫియొద్దీన్, సీపతి సత్యనారాయణ, రంగు అశోక్, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



### ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో పహల్గాం ఘటన పట్ల నివాళులు

#### - పర్యాటకులపై ముష్కరుల ఉగ్ర దాడిని ఖండిస్తున్నాం

**సూర్య,రాయికల్**

పర్యాటకులపై ముష్కరుల ఉగ్ర దాడిని ఖండిస్తూ రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ సభ్యులు నివాళులు అర్పించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉగ్రవాదానికి కుల,మత ప్రాంతం భేదం లేదని ప్లకార్డులు ప్రదర్శించారు. అన్నదమ్ముళ్ల కలిసి మెలుగుతున్న భారతదేశంలో మతం పేరుతో మారణ హోమం సృష్టించాలనుకోవడం అవివేకం అని నాయకులు అన్నారు. సామాన్యులను చుట్టుముట్టి ఆటవికంగా హత్య చేసి, గెలిచావ నుకోవడం అసమర్థుల చర్య అని,అక్కడ ఆగిన ఊపిరి ప్రతి భారతీయు ల్లోని ఉద్రేకం రగిల్చిందన్నారు. జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాంలోని బైసరన్ లోయలో పర్యాటకులపై పాకిస్తాన్ ముష్కరుల ఉగ్రవాదులు తుపాకులతో విచక్షణారహితంగా దాడి చేయడాన్ని రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని,యాత్రికులకు కన్నీటి నివాళి అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ ముస్లిం ప్రజలు పాల్గొనడం జరిగింది

### ఉత్పత్తి లక్ష్యాలు రక్షణతో సాధించాలి, పని గంటలు పూర్తి స్థాయిలో వినియోగించాలి.

#### - డైరెక్టర్ (పిపి, పా) కొప్పుల వెంకటేశ్వర్లు


**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్ట్ ను సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ %౮% ప్లానింగ్, పా) కొప్పుల వెంకటేశ్వర్లు, ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తో కలిసి సందర్శించారు. వారు ముందుగా ఓసీపీ-3 కృషి భవన్ నందు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం నందు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించి గనికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు, ఓవర్ బర్డన్ లక్ష్యాలు అడిగి తెలుసుకొని, లక్ష్యాలకు అనుగుణంగా ఓవర్ బర్డన్ తొలగింపు పని స్థలాలు యంత్రాల వినియోగం పెంచుకోవాలని, తదితర విషయాలను అధికారులకు సూచించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఉద్యోగులకు అందిస్తున్న క్యాంటీన్ సదుపాయాలను పరిశీలించి, స్వయంగా అధికారులతో మరియు ఉద్యోగులతో కలిసి టిఫిన్ చేశారు. అలాగే ఓసీపీ-3 వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించి, క్వారీ లోనికి దిగి డ్రాగ్ లైన్, కోల్ బెంచ్ మరియు ఆర్వీఆర్ గుత్తేదారు నిర్వహిస్తున్న ఓవర్ బర్డన్ తొలగింపు పని స్థలాలను పరిశీలించారు. అనంతరం సి హెచ్ పీ నుండి బొగ్గు రవాణా విషయాలను తెలుసుకున్నారు. వర్షాకాలం వచ్చే లోగా ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, యంత్రాల పూర్తి పని గంటలు వినియోగిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని డైరెక్టర్ (ప్రాజెక్ట్ %౮% ప్లానింగ్, పా) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. అలాగే వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మంచి నీరు, మజ్జిగ తీసుకోవాలని వారు తెలిపారు. వారి వెంట ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, సిఏంఓఏఐ ప్రతినిధి నర్సింహులు, డిజిఎం (పర్సనల్) %౮% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజీఎం (ఐఇడి) మురళీకృష్ణ, ఓసీపీ-3 మేనేజర్ భరత్ కుమార్, డీజీఎం విజయ్ కుమార్, సి హెచ్ పీ ఇంచార్జ్ సదానందం, సీనియర్ ఎస్టేట్ అధికారి జె.సునీత, డివైపిఎం వేణుగోపాల్, ఇతర అధికారులు మరియు ఆర్వీఆర్ గుత్తేదారు, ప్రతినిధులు, నాయకులు ఎల్.ప్రకాష్, రాజరత్నం తదితరులు ఉన్నారు.

### వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని వావి లాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. అదే విధంగా ఫార్మసీ స్టోర్ లోని వేసవి కాలానికి సంబంధించి మందుల నిల్వలను, కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు, దయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డులు పరిశీలించారు. అక్కడికి వచ్చిన రోగులను వారికి అందుతున్న సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేబర్ రూమ్ ని సందర్శించి కలెక్టర్ సూచనల మేరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొదటి కాన్పులన్ని గవర్నమెంట్ నార్మల్ డెలివరీ కొరకు ప్రోత్సహించి సిజేరియన్ డెలివరీ పర్సంటేజీ తగ్గించాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని నార్మల్ డెలివరీలను పెంచాలన్నారు. అదే విధంగా అవుట్ రీచ్ కేంద్రాలలో ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికి ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికి స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వావిలాల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం.

#### - శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపాల్.

**సూర్య,ఇల్లంతకుంట.**

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ దేవరాజం, అధ్యాపకులు సన్మానించారు. అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, అధ్యాపకుల పట్టుదల విద్యార్థులకు ఈ విజయాన్ని తీసుకువచ్చిందన్నారు. టాపర్ల వివరాలు ఇలావున్నాయి. కే.సాగర్ 986,పి.ఉదయశ్రీ 918,సి.మహాలక్ష్మి 842,వి.వినయ్ 778,బి.అనిల్ - 635 మార్కులు సాధించారు. విద్యార్థులు మాట్లాడుతూ తమ విజయం అధ్యాపకుల ప్రోత్సాహం, ప్రిన్సిపాల్ మార్గదర్శకత్వం వల్లనే సాధ్యమైందని, వారు తమని ఎంతో విశ్వాసంతో ముందుకు నడిపించారన్నారు. ప్రిన్సిపాల్ విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఉగ్రవాదుల దాడి దుర్మార్గం

#### - నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన


**సూర్య, వేములవాడ**



కాశ్మీర్ టూరిస్టులపై (పహల్గామ్) లో ఉగ్రవాదులు విచక్షణార హితంగా జరిపిన కాల్పుల్లో 28 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందని ముస్లింలు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన ఈ అమానుష చర్యను నిరసిస్తూ వేములవాడ పట్టణం అర్బన్ కాలనీలోని మదీన మసీదులో చేతులకు నల్ల బ్యాడ్జీలు ధరించి ఉగ్రవాదం నశించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ దుర్మార్గమైన ఉగ్రవాద దాడులతో దేశ సమగ్రతను ఎవరూ భగ్నం చేయలేరన్నారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న అరాచక ఉగ్రవాదులను పట్టుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే శిక్షించాలన్నారు. ఒకవైపు మన సైనిక బలగాలు దేశ రక్షణలో నిత్యం అపార త్యాగాలు చేస్తుంటే, దేశ గౌరవాన్ని దెబ్బతీసేందుకే ఉగ్రవాదులు ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని తరిమి కొట్టేందుకు కులమతాలకతీతంగా దేశమంతా ఒక్కటై ముందుకు సాగుతూ జాతీయ భావాన్ని తెలియజేయాలన్నారు. ఉగ్రవాదులను ఏరివేసేందుకు మరింత కఠినమైన చట్టాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సరస్వతి ఆలయంలో అడాస్ట్రా స్కూల్ టీచర్స్ పూజలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని అడాస్ట్రా ప్లే,ప్రైమరి స్కూల్ నూతనంగా ప్రారంభం అవుతున్న సందర్భంగా సరస్వతి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులపై సరస్వతి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని వేడుకుంటు మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారి తీర్థ ప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ముద్దం నరేందర్, టీచర్స్ దివ్య, మౌనిక, లక్ష్మి మల, అఖిల తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటానికి రైతుల పాలాభిషేకం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల సౌకర్యార్థం ధాన్యం పోసుకునేందుకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు లో స్థలం పర్మిషన్ ఇప్పిచ్చినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ మాట్లాడుతూ 24 గంటలు రైతుల మేలు గురించే ఆలోచించే నాయకుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని కొనియాడారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వం లోనే రైతన్నలు ఎక్కువ ఆనందంగా స్వేచ్ఛగా జీవిస్తారని అన్నారు. అలానే చొప్పదండి మార్కెట్ యార్డు ను కూడా చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రం లో ఉత్తమ మార్కెట్ యార్డు గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిలుక సంజీవ్, కొత్తపెల్లి నవీన్ కుమార్,జక్కుల అనిల్ పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్,చుప్ప శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.



### పీఈటి పోస్టు కు దరఖాస్తు చేసుకోండి

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాల బాలికలకు) వేసవి శిక్షణ కొరకు వివిధ క్రీడాంశాల్లో అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, వాలీబాల్ మరియు ఫుట్ బాల్ శిక్షణ ఇచ్చేందుకు అర్హత కలిగిన పి.ఈ.టి లు మందమర్రి, సోమగూడెం, బెల్లంపల్లి మరియు రామకృష్ణాపురం వారు ఈ నెల ఏప్రిల్ 28 వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా మందమర్రి జి.ఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో దరఖాస్తు చేసుకోవాలని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా క్రీడల్లో అనుభవం కలిగిన పి.ఈ.టి లు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం కలిగిన క్రీడాకారులు శిక్షణ ఇచ్చేందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. 25 రోజుల శిక్షణకు గౌరవ వేతనం అందిస్తామని తెలిపారు.

# గుండి ఆలయ భూమి వేలంపాటలో పోటాపోటీ...

## - 8.15 ఎకరాలకు5.40 లక్షల వేలం.... - పోలీస్ బందోబస్తు మధ్య అధికారుల వేలం..

**సూర్య రామడుగు**

దేవాలయానికి సంబంధించిన వ్యవసాయ భూముల కౌలు కోసం8.15ఎకరాలకు 5.40లక్షల రూపాయలు వేలం పాట పోలీసు పహారా మధ్యలో జరగడం కోసం మెరుపు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గుండి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థాన ఆలయంలో వ్యవసాయ భూముల కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వేలంపాట పాడారు. వేలంపాట ప్రారంభమయ్యే సమయంలో వేలం పాటలో పాల్గొనే వ్యక్తులకు గత కొద్ది సంవత్సరాల నుండి ఈ భూములను సాగు చేసుకుంటున్న వ్యక్తులకు మొదట వాగ్వాదం జరిగింది. దీంతో దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి మారుతి పోలీస్ బందోబస్తును పిలిపించి వేలంపాట నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయం పేరట 13 ఎకరాల9 గుంటల భూమి ఉండగా ఆరు సర్వే నెంబర్ల భూములను వేలంపాట వేసేందుకు సిద్ధమయ్యారు. వేలంపాట పాడేవారికి ధరవత్త కింద ఎకరానికి రెండు వేల రూపాయలను దేవాదాయ శాఖ అధికారులు తీసుకుంటున్న క్రమంలో వేలంపాట లో పాల్గొంటున్న వ్యక్తులకు గతంలో సాగు చేస్తున్న వ్యక్తులకు వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో



పోలీసులను పిలిపించి బందోబస్తు మధ్యన ఆలయ అధికారులు వేలంపాట నిర్వహించారు. ఈ సందర్భంగాగత 40 ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న వారికి కాకుండా మా భూములపై ఇప్పుడు కొత్తవారికి వేలంపాట అప్పగిస్తే మేము ఎక్కడికి పోవాలి అంటూ అధికారులను నిలదీశారు. దీంతో దేవదాయ శాఖ నిబంధనల ప్రకారం ఎవరైనా వేలంలో పాల్గొనవచ్చని సూచించడంతో వేలంపాట కొనసాగించారు..

**8.15ఎకరాలకు 5.40లక్షల వేలం...**

సర్వే నంబర్ 189 లో3. 15 గుంటల భూమికి ఏకంగా 2 లక్షలు1.29 కుంటల భూమికి1 లక్ష 3 ఎకరాలకు1.60 లక్షలు మొత్తం కలిపి 4.60 లక్షల రూపాయలను గోపాలరావుపేట గ్రామానికి చెందిన నేరెళ్ల వెంకటి వేలంపాట దక్కించుకున్నారు.సర్వేనెంబర్465 లో60 గుంటల భూమికి 80,000 నీలం రాములు ఔరగొండ ఐలయ్య అనే వ్యక్తులు వేలం పాట పాడారు. పోటాపోటీగా సుద్దాల మల్లయ్య నేరెళ్ల వెంకటి వేలంపాటలో పోటీపడి 6. ఎకరాల 35 గుంటలకు 4.60 లక్షల రూపాయలను నేరెళ్ల వెంకటి దక్కించుకున్నారు. సర్వే నెంబర్ 465 లో 80 వేలకు మరో ఇద్దరు వ్యక్తులు దక్కించుకున్నారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవుని మన్యం 13 ఎకరాలు కాగా అందులో 9 ఎకరాల భూమిని సాగులో ఉందని గమనించి వేలం వేయడంతో మొత్తం 50.40 లక్షల రూపాయలు సొంతం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవసాయ భూమి రెండు సంవత్సరాలకు గాను వేలంపాటలో దక్కించ ుకున్న వ్యక్తులు సాగు చేసుకునటానికి ఆదేశాలు ఉంటాయని అధికారులు సూచించారు. దేవుని మన్యం పూర్తిగా దేవదాయ శాఖ నిబంధన ప్రకారమే జరుగుతుందని దీనికి లోబడి వేలంపాటలో పాల్గొన్న వ్యక్తులు సాగుచేసుకొని సరైన సమయంలో శిస్తు చెల్లించాలని లేనియెడల వారిని తొలగించబడు తుందని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ ఈవో మారుతి జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మహేందర్ తాజా మాజీ సర్పంచ్ ప్రవీణ్ మాజీ ఎంపిటిసి శ్యామ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బిసి సంఘం మండల అధ్యక్షులు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను చొప్పదండి మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎగోల్లపు రాజకుమార్ గౌడ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ కుమార్ ను శాలువాతో సన్మానించారు.బిసి సంక్షేమ కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్,చొప్పదండి మండల ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు చొక్కాల లక్ష్మణ్, మాజీ వార్డ్ సభ్యులు పోగుల రమేష్ తో పాటు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ లో ఏడో రోజు కొనసాగుతున్న సమ్మె

**సూర్య, సెంటినరీ కాలనీ**



జేఎన్టీయూహెచ్ మంథని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు స్టేట్ కో-ఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెను ఏడో రోజు వినూత్నంగా కొనసాగించారు. రాష్ట్రం లోనే అత్యంత ప్రమాద స్థాయిలో ఉన్న ఎండ తీవ్రతలో సైతం సమ్మె కొనసాగించారు. ఇందులో భాగంగా ఒంటి కాలు పై నిల్చొని కాంట్రాక్టు అధ్యాపకులు నిరసన తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో గల వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న మాలాంటి కాంట్రాక్టు అధ్యాపకులను గతంలో రెగ్యులర్ చేయడం జరిగిందని, అంతే కాకుండా మరికొన్ని రాష్ట్రాలలో ప్రత్యేకమైన చట్టం ద్వారా రెగ్యులరైజ్ చేశారని తెలిపారు. అదే విధంగా మాకు కూడా న్యాయం జరగాలని కోరారు

## ఉగ్రదాడిని ఖండిస్తూ ప్రశాంతంగా ముగిసిన బంద్

**సూర్య,రాయికల్**



పాహెల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన రాయికల్ పట్టణ బంద్ ప్రశాంతంగా ముగిసింది.ఇట్టి బంద్ కు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతూ బంద్ నిర్వహించారు.దీంతో రాయికల్ పట్టణ కేంద్రం వీధులన్నీ నిర్మానుషంగా మారాయి. వ్యాపార, వాణిజ్య సంస్థలు,ప్రైవేట్ కార్యాలయాలు బంద్ లో పాల్గొని మూసివేశారు.హిందూ సంఘాల నాయకులు భారీగా తరలివచ్చి పట్టణ పుర వీధుల్లో గుండా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.

## జమ్మూ కాశ్మీర్లో ఉగ్ర మూకల దాడిని ఖండిస్తూ నిరసన

### - ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య చందుర్తి**



జమ్మూ కాశ్మీర్ పహాల్గాంలో ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ చందుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శి అజీమ్ సూచనమేరకు నిరసన, కొవ్వతుల ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు, అనంతరం మహమ్మద్ అజీమ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య మాట్లాడుతూ ఉగ్రమూకల దాడిలో మృత్యువాత పడిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, దాడి గటనలలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు, కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి బతుకుతున్న భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హెూమం సృష్టించాలనుకోవడం అవివేకమన్నారు. పర్యాటకులను, సామాన్య ప్రజలను చుట్టూ ముట్టి ఆటవికంగా హత్య చేసి గెలిచామనుకోవడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్ర మూకల దాడిలో ఆగిన ఊపిరి ప్రతి భారతీయుల్లోనూ ఉద్రేకాన్ని రగిలించిందన్నారు. ప్రశాంతంగా ఉన్న జమ్మూ కాశ్మీర్లో మతం ముసుగులో దాడి చేసిన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలను, దాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గొట్టే మనోహర్, ప్రధాన కార్యదర్శి రాజూరి విష్ణు, మండలంలోని జర్నలిస్టులు గంగాధర్, మధు, యాక్యూబ్, రఘురామ్, జలంధర్ లు పాల్గొన్నారు,

## రజతోత్సవ సభకు భారీ ఎత్తున ప్రజలు తరలి రావాలి..

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాల సందర్భంగా వరంగల్ లో ఈనెల 21 నిర్వహించే రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో జనాలు తరలి రావాలని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని శివ సాయి గార్డెన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సభను ఉద్దేశించి మాట్లాడనున్నారని, ప్రతి ఒక్కరు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో వెనుకబడి పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం

### - వేములవాడ సీఐ వీరప్రసాద్

**సూర్య, వేములవాడ:**

వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారి కార్యాలయంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వేములవాడ సీఐ వీరప్రసాద్ తెలిపారు. దీనికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ గీతే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిలు విచ్చేయుచున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులుహాజరై, విజయవంతం చేయాలని కోరారు.

## కేసిఆర్ సభా స్థలాన్ని సందర్శించిన 'చల్మెడ బృందం

**సూర్య, వేములవాడ:**



ఈనెల 27 ఆదివారం వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వద్ద రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన జరిగే పార్టీ రజతోత్సవ సభ స్థలాన్ని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్ని మండలాల ముఖ్య నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి వచ్చే పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు చేసిన ఏర్పాట్లను తెలుసుకున్నారు. వారి వెంట అన్ని మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వేములవాడ మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## మండల ముదిరాజు సంఘానికి లక్ష రూపాయల విరాళం అందించిన ఎన్నారై మోతె రాములు.

**సూర్య చందుర్తి.**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ముదిరాజు మండల సంఘం భవన నిర్మాణంలో భాగంగా మండల కేంద్రానికి చెందిన ఎన్నారై మోతే రాములు తమ వంతు సహకారంగా భవన నిర్మాణ పనుల కొరకు లక్ష రూపాయలు విరాళాన్ని శుక్రవారం రోజున చందుర్తి మండల కేంద్రంలోని ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో మండల సంఘ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజు సంఘం మండల అధ్యక్షులు తుపాకుల రవి మాట్లాడుతూ మోతే రాములు చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొల్పుతున్న విగ్రహాలకు గాని దేవాలయ భవన నిర్మాణాలకు గాని తమ వంతు సహకారనికి తోడ్పడుతున్నారని అనేక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్నారని ఈ సందర్భంగా అన్నారు. ముదిరాజు మండల సంఘ ఆధ్వర్యంలో మోతె రాములను సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘ మండల నాయకులు, గ్రామ నాయకులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పహేల్గామ్ మృతులకు కోరుట్ల IMA వైద్యుల నివాళులు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలో గురువారం సాయంత్రం IMA, KMOGS వైద్యులు పహేల్గామ్ మృతులు కొరకు క్రొవ్వత్తుల ప్రదర్శనతో 2 నిమిషాలు మౌనం పాంటించారు. IMAవైద్యులు మాట్లాడుతూ కాశ్మీర్ లో అనంతనాగ్ జిల్లాలోని పహేల్గామ్ ఆయత పాకిస్తాన్ టెర్రరిస్టుల కాల్పులను తీవ్రంగా ఖండించారు.చర్యకు ప్రతి చర్య ఉండాలని కోరినారు.వైద్యులు భారత ప్రభుత్వాన్ని భారత దేశ సమగ్రతను అందరూ ఐక్యంగా ఉండి కాపాడుకోవాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో సీనియ వైద్యులు డా. అనూప్ రావు, %×పీూ% ప్రెసిడెంట్ డా. రాజేష్, రేగొండ, జనరల్ సెక్రటరీ డా. కటుకం జగదీశ్వర్, డా అన్వేష్, డా రవి కిరణ్, %ఖమీూ+ూ% ప్రెసిడెంట్ డా. స్వతి అనూప్,డా. మనోజ్ పసునూరి, డా.రమేష్, డా. లక్ష్మీపతి, డా.రాజేందర్,డా. ఇంద్రనీల్, డా. నరేష్, డా.సంపత్,అనూరాధ,జగదీశ్వర్, డా.జ్యోత్స్న, డా.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ పై తేనెటీగల దాడి

**సూర్య, హుజురాబాద్ రూరల్.**

హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామం లో అంగన్వాడీ టీచర్ సరోజన పై శుక్రవారం తేనెటీగల దాడి చేసినట్లుగా గ్రామస్తులు తెలిపారు. వెంటనే గాయపడ్డ ఆమెను 108 వాహనంలో హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించినట్టు వారు తెలిపారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- మాజీ ఎంపీపీ ఆరేల్లి దేవక్క-కొమురయ్య గౌడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని రామగిరి మండల మాజీ ఎంపీపీ ఆరేల్లి దేవక్క-కొమురయ్య గౌడ్ అన్నారు. రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోశం, బేగంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీ నిర్వహించారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫోటోలు, రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకొని ప్రజలకు రాజ్యాంగం విలువను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాలరాస్తు, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై



భీమ్, జై సంవిధాన్ నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అంటే ప్రధాని మోదీకి ఏమాత్రం విలువ లేదని, అందుకే పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ని కించపరిచే విధంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం అంటే బీజేపీ దృష్టిలో పుస్తకం మాత్రమేనని, కానీ తమ దృష్టిలో రాజ్యాంగం అంటే పవిత్ర గ్రంథం అని పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పేదలంటే మోదీకి పట్టింపే లేదని, ఆయన ధ్యాసంతా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడంపైనే ఉందని నాయకులు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కల్వల శంకర్, యూత్ అధ్యక్షులు ఊదరి కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొరకొప్పుల తులసిరాం గౌడ్, తీగల రాజమల్లు, శ్రీరాముల కుమార్ యాదవ్, బొంతల సదానందం, కొత్తూరి మోహన్, సుద్దాల కిరణ్, లక్కార్తి మల్లయ్య, గుండా శ్రీనివాస్, రేణికుంట్ల కొమురయ్య, రేగళ్ల రాజేశం, అనవేన రాజమల్లు, మాతంగి కుమార్, రంగం దశరథం, కందుకూరి శ్యామ్, అమ్మ సారయ్య, బరుపటి కొమురయ్య, ఆరంద రాజు, లక్కార్తి శ్రీను, తాళ్లపల్లి అంజయ్య, హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు .

## బకాయి వేతనాలు విడుదల చేయాలని ఉపాధి హామీ కూలీల ర్యాలీ

**సూర్య, మంథని**



మంథని మండలం ఎగ్లా స్పూర్ గ్రామంలో మూడు నెలల ఉపాధి కూలీల బకాయి వేతనాలు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కూలీలకు బిల్లులు చెల్లించలేదని, రెక్కాడితే గాని డొక్కాడని కష్టజీవులు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లను మొదలుకొని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి హామీ కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని బకాయి వేతనాలు విడుదల చేసి, ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ-ఏఐటీయూసీ

**సూర్య, బోయినపల్లి**



మండలం కొత్తపేట గ్రామంలో మే డే పోస్టర్,కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి.రాములు మాట్లాడుతూ మే 1 న జరిగే 139 వ మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేసి భవిష్యత్ కాశర్యక్రమాలను రూపొందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకన్న,బాబాయ్, అనూష,మల్లవ్వ,నర్సవ్వ,పద్మ,ఎల్లవ్వ, రాజమని,లావణ్య,లక్ష్మి, దుర్గవ్వ,తదితర కార్మికులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకే భూభారతి

**- అడిషనల్ కలెక్టర్ వేణు.**

**సూర్య, పాలకుర్తి.**



రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకే ప్రభుత్వం కొత్తగా భూభారతి పేరుతో కొత్త పథకానికి నాంది పలికిందని పెద్దపెల్లి అడిషనల్ కలెక్టర్ డి వేణు పేర్కొన్నారు. శుక్రవారం పాలకుర్తి మండలం లో భూభారతి పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ వేణు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ ను బలోపేతం చేసి రైతులకు తోడుగా ఉండేందుకే ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఏ విధంగా అయితే ఆధార్ కార్డు మనుషులకు అమల్లో ఉందో అదే విధంగా భూములకు కూడా భూ ఆధార్ పేరుతో కొత్త కార్డులను కూడా ప్రవేశపెట్టే ఆలోచనలో ప్రభుత్వ ఉన్నదని అన్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూభారతి ద్వారా అవినీతికి ఏమాత్రం ఆస్కారం ఉండదని తెలిపారు. గతంలో ఎలాంటి ఫిర్యాదులు అభ్యంతరాలు ఉన్న సివిల్ కోర్టుకు వెళ్లి పరిష్కరించుకునే పరిస్థితి ఉండేదని ఇప్పుడు అలా కాకుండా కలెక్టర్ , ఆర్డీవో స్థాయిలోనే అపిల్ చేసుకోవచ్చని ఆయన వివరించారు. కలెక్టర్ స్థాయిలో కూడా అభ్యంతరాలు ఉంటే భూభారతి ట్రిబ్యునల్ ఆశ్రయించే వెసులుబాటును ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ పథకం ద్వారా అన్ని రెవెన్యూ రికార్డులు మధుర పరచడం జరుగుతుందని ప్రతి డిసెంబర్ లో గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను గ్రామసభలో ప్రదర్శించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కన్నాల , పుట్నూర్ సహకార సంఘాల అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి గాలిపెల్లి తిరుపతి తాసిల్దార్ జ్యోతి తో పాటు ఇతర రెవెన్యూ అధికారులు హాజరయ్యారు.

## పెహల్గాం మృతులకు జర్నలిస్టుల నివాళులు.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాశ్మీర్ లోని పెహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి క్యాండిల్ వెలిగించి మౌనం పాటించారు. పహల్గం లో ముష్కరుల హింసకాండను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే కాల్వ రామచంద్రారెడ్డి గృహం వరకు క్యాండిల్ ర్యాలీ చేపట్టి ఈ సందర్భంగా ఉగ్ర దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్రదాడులకు పాల్పడడం అభివృద్ధికి తిలోదకంగా మారుతుందని వారు పేర్కొన్నారు.అమరులైన మృతుల కుటుంబాలు తమ సంతాపాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సోన్నాయి టెంకం చంద్రమౌళి,రావి కోటేశ్వర్,సిద్ధం సదానందం,బాలే శివ ప్రసాద్,మేకల మల్లేశ్,శ్రీమంతుల కొండాల్, అనంతరెడ్డి ,గాదర్ల వెంకట్ రాజం,మెట్టు మధుకర్,దుర్గం మల్లేష్,జీలుకర రమేష్,ముస్కు అశోక్,రామగల్ల సురేష్, వద్దూరి రాజేశ్వరరావు,ఒద్నల అజయ్, బెజ్జాల ప్రభాకర్,పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారులు మద్దతు తెలిపారు.

## ఆర్టీసీ బస్సును ప్రయాణికుల సౌకర్యార్థం నడపాలి..

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామం సిరిసిల్ల వన్ పల్లి రూట్ మీదుగా నడిచే ఆర్టీసీ బస్సును ప్రయాణికుల సౌకర్యార్థం నడపాలని గజ్జెల ప్రశాంత్ శు క్రవారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. . పోయి ప్రయాణికులతో దురుసుగా మాట్లాడుతూ, దుర్భాషలాడుతూ ప్రయాణికులు దిగాల్సిన చోటు కాకుండా వేరే చోట దించడం లేదని వాపోయారు. ఆర్టీసీలో చెయ్యి ఎత్తిన చోట బస్సు ఆపబడును. అని రాసి పెట్టడం రాతలకే పరిమితం అయ్యేటట్లు చేస్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాంచందర్ నాయక్ పై చర్యలు తీసుకోవాలని గర్జనపల్లి గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తెచ్చిన మహాలక్ష్మి పథకం గ్రామీణ మహిళలకు, పేదవాళ్లకు అందకుండా పోతున్నది. సదరు డ్రైవర్ కనీసం గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, ఆపరేషన్ అయిన వాళ్ళు అని బ్రతిమిలాడినా బస్సును ఆపకుండా నడుపుతున్న ఇలా ఎందుకు చేస్తున్నావని అడిగితే మీరు ఎవరికీ చెప్పుకుంటారో చెప్పుకోండి అని భాధ్యతరహితంగా వ్యవహరిస్తున్న సదరు డ్రైవర్ పై విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గజ్జెల ప్రశాంత్, గజ్జెల అశోక్, నగరపు పోచయ్య, లంక రాజయ్య, దోమకొండ స్వామి, మల్యాల గోవర్ధన్, లింగంపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం నవాబ్ పేటకు చెందిన మల్లోజి మల్లారెడ్డి భార్యకు ఇటీవల అనారోగ్యం కారణంగా కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందడం జరిగింది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ఆమెకు హాస్పిటల్ కు సంబంధించిన ట్రీట్మెంట్ పూర్తిగా చేయించడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబం కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పనులకు వెళ్లకపోవడంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఐఎన్టియుసి నాయకులు పరమంకుశం శ్రీనివాస చారి దృష్టికి తీసుకురాగా వారు అమ్మ ఫౌండేషన్ శ్రీజ ని సంప్రదించి మల్లారెడ్డి కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు ఇప్పించడం జరిగింది. అందుకుగాను ఆ కుటుంబ సభ్యులు అమ్మ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోటుమూరి శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల మోహన్, ముడత శంకర్, పాక్స్ మాజీ డైరెక్టర్ ఆసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## కష్టజీవుల కార్మిక దినోత్సవం, మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**సూర్య, బోయినపల్లి.**



మండలం కోరెమ్ గ్రామ హమాలీల ఆధ్వర్యంలో మేడే, కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. మే ఒకటో తేదీన జరుపుకునే మేడే దినోత్సవం మండల కేంద్రంలో కష్టజీవుల ఎర్రజెండాను ఎగరవేయడం జరుగుతుంది కాబట్టి ఆ రోజు ఈ మండలంలో ఉన్న గ్రామాల అన్ని రంగాల కార్మికులు హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, మహిళా బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, సన్న కారు చిన్న కారు రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల కష్టజీవులు అందరూ ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్ పిలుపునివ్వడం జరుగుతుంది. కార్యక్రమంలో కో రేమ్ హమాలి కార్మికులు సంబు వీలందర్, ఇస్తారి, మేకల శీను, మేకల మహేందర్, పెద్ది గారి అశోక్, ఎండి రహీం, రాగుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..."ఫేర్ వెల్"

**- విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు**

**సూర్య, గంభీరావుపేట**



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థినిలు శుక్రవారం ఫేర్ వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిల సాంస్కృతిక నృత్యాలు ఆటపాటలు అలరించాయి. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.ముందుగా జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రదాడిలో మరణించిన మృతులకు మౌనం పాటించి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుని దేశ అభ్యున్నతికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఎర్ర రామేశం పంతులు మెమోరియల్ ట్రస్టు ద్వారా కళాశాలలో చదువుతూ ప్రతిభ కనబరిచిన వారికి మొదటి రెండవ బహుమతులను ఇచ్చి ప్రోత్సహించారు. అలే అలాగే జనరేటివ్ ఏఐపై నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సులో భాగంగా పోస్టర్ ప్రజెంటేషన్ రంగోలి కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# ఉగ్రదాడికి నిరసనగా జర్నలిస్టుల శాంతిర్యాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం వద్ద అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రదాడిని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీయూడబ్ల్యూజే - ఐజేయు) తీవ్రంగా ఖండించింది. జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఇది పిరికిపంద చర్య అని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ అన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టులు కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దుఃఖంలో పాలుపంచుకుంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి, మానవత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జమ్మూ కాశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చింతకింది చంద్రమొగిళి, గుడ్ల శ్రీనివాస్, యండీ.గౌస్ పాషా, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, వీరమల్ల విద్యాసాగర్ రావు, పంది కుమార్, ముత్యాల కృష్ణమూర్తి, కొలిపాక కృష్ణ, మోదుంపల్లి సాగర్, ఈదునూరి జైపాల్, తిరుమల సురేష్, మోలుగూరి కమల్, జాపతి సంజీవ్, కన్నూరి ఆంజనేయులు, యండీ.ఇబ్రహీం, మాజీద్ పాషా, యండీ.వలీ పాషా, తిరుపతి, కొలిపాక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గం ముష్కర దాడి పై జగిత్యాల వాకర్స్ నిరసన

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివిధ సెంటర్ల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన సెంటర్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అమరులైన పర్యాటకులకు జోహార్లు అర్పిస్తూ పాకిస్థాన్ వ్యతిరేకంగా మీద నినాదాలు చేశారు. వివేకానంద మినీ స్టేడియం, ఎస్ కె ఎన్ ఆర్, మున్సిపల్ పార్క్, ధరూర్ క్యాంప్ వాకర్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సుమారు 500 బైక్స్ పై తహసీల్ చౌక్, కొత్తబస్టాండ్, టవర్ క్లక్, గంజ్, హనుమాన్ వాడ, ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్ మీదుగా పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ చేపట్టి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదలు చేసారు.అంతకు ముందు వాకర్స్ తహసీల్ చౌక్ లో ఉగ్రవాద చర్యకు మృతి చెందిన వారికి సంతాపంగా 2 నిముషాలు మౌనం పాటించారు. అనంతరం పలువురు వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పర్యాటకులపై పాశవిక దాడికి పాల్పడ్డ ఉగ్రవాధులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఒద్ది హరిచరణ్ రావు, అధ్యక్షులు ఐల్నేని వెంకటేశ్వరరావు, గౌతంరెడ్డి, గుండా సురేశ్, పాత సుధాకర్, ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు కొత్త ప్రభాకర్, ముప్పల రామచంద్ర రావు, మాజీ కౌన్సిలర్ లు గాజుల రాజేందర్, రేపేల్లె హరికృష్ణ, నేరెళ్ల వెంకన్న,సుధాకర్ రావు ఎర్ర నర్సయ్య రవి శేఖర్ గౌడ్, గంగాధర్, రంగు రాజయ్య, రమణారావు, దాదాపు 600 మంది వాకర్స్ పాల్గొన్నారు.డాక్యుమెంట్ రైటర్ల ఆఫీసుల మూసివేత. జమ్ము కాశ్మీర్ ఘటనకు నిరసనగా హిందూ సంస్థలు శుక్రవారం జగిత్యాల బంద్ కు పిలుపునివ్వగా, జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అనుబంధ డాక్యుమెంట్ రైటర్లు, స్టాంపు వెండర్లు స్వచ్ఛందంగా తమ కార్యాలయం మూసి వేసి బంద్ లో పాల్గొన్నారు.అంతకుముందు అమరులైన పర్యాటకుల ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. డాక్యుమెంట్ రైటర్లు కదలి మోహన్ రావు, రాజారాం, రాజశేఖర్, రవి,వడ్డేపల్లి రవీందర్ పాల్గొన్నారు.

## పహాల్గం పర్యాటకుల ఆత్మ శాంతించాలని మస్జీద్ లో ప్రార్థనలు

**సూర్య - కథలాపూర్**



జమ్మూ - కాశ్మీరు పహాల్గం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మ శాంతించాలని శుక్రవారం మండల కేంద్రంలోని జామే మస్జీద్ లో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మండల కో- ఆప్షన్ మాజీ సభ్యుడు రఫీ మాట్లాడుతూ కాశ్మీర్ సందర్శనకు వెళ్లిన 30 మంది పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఇది హేయమైన చర్య అని ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఇది ఒక కుటుంబానికి సంబంధించిన సమస్య కాదని యావత్ భారత దేశానికి సంబంధించిన ప్రతిష్ఠ అని అన్నారు. దాడులకు పాల్పడిన ఎంతటి వారినైనకఠినంగా శిక్షించాలని, ప్రభుత్వ నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చాంద్, హాజీ, మొయిన్, ఇషాక్, షఫీ, షరీఫ్, షకీల్, ఫర్హాన్, హుస్సేన్, మౌలానా, అర్షద్, సాజిద్, మాలిక్, అబ్రార్, అమన్, అయాన్, శయాన్, ఆశ్రాఫ్ తదితరులు ఉన్నారు.

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారికి డిక్కీ కోఆర్డినేటర్ సన్మానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ ను దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ (డిక్కీ) కో ఆర్డినేటర్ నల్ల శ్యామ్ శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్సి డెవలప్మెంట్ ఆఫీసర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సి డెవలప్మెంట్ ఆఫీసర్ రాజ్ కుమార్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ నెల 5 న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 11 న మహాత్మా జ్యోతిబాపూలే జయంతి, 14 న అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించినందున కృతజ్ఞతాపూర్వకంగా సన్మానించినట్టు నల్ల శ్యామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సి డెవలప్మెంట్ ఆఫీసర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ మహనీయుల జయంతులు బహుజనుల సహకారంతో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.

## మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ప్రమోద్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మలేరియా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ప్రమోద్ కుమార్ కోరారు.శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జగిత్యాలలో వైద్య, ఆరోగ్య సిబ్బందితో కలిసి డిఎమ్,హెచ్ ఓ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు 2030 నాటికి మలేరియా నిర్మూలనకు సమాజంతో కలిసి మనం పని చేద్దామన్నారు.గ్రామాల్లో, ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీటి నిలువల్లో దోమలు వృద్ధి చెందుతాయని తద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. దోమలు పుట్టకుండా, మనుషులను కుట్టకుండా చూసుకుంటే మలేరియాను తరిమికొట్టవచ్చని అన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్,డాక్టర్. శ్రీలత, ఏఎన్ఎం లు మేరీ, మాదేశి శిరీషా,ఆశాలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల బంద్ ప్రశాంతం

**- స్వచ్ఛందంగా మూసివేసిన వ్యాపారులు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కాశ్మీర్ ఘటనకు నిరసనగా జగిత్యాలలో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జగిత్యాల పట్టణ బంద్ కు పిలుపునివ్వగా జగిత్యాలలో వ్యాపారులు స్వచ్ఛందంగా మూసివేశారు.బంద్ కు దాదాపు అన్ని దుకాణాలు మూసివేయగా,ఘటనకు నిరసనగా జగిత్యాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉదయమే భారీ ర్యాలీ నిర్వహించారు. కాశ్మీర్ ఘటనకు నిరసనగా ఇచ్చిన పిలుపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

## ఉగ్ర దాడిలో అమరులకు కొవ్వొత్తుల నివాళి

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



పహల్గామ్ ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మ శాంతి చేకూరాలని కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో రెయిన్బో పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు.కాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదులు అక్కడికి వచ్చిన టూరిస్టులపై దాడి చేసి అతి కిరాతకంగా హతమార్చడం ఎంతో బాధాకరమని, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు, అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ మృతి చెందిన వారి ఆత్మ శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాం డెంట్ బొద్దూరి హెరాల్డ్, ప్రిన్సిపాల్ సుహాసిని తో పాటు విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## టూరిస్టులపై దాడి హేయమైన చర్య

**సూర్య గన్నేరువరం**



కాశ్మీర్ లోని పహెల్గాంలో పాక్ ఉగ్రవాదులు జరిపిన దాడులు నిరసిస్తూ గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో, మృతి చెందిన టూరిస్టులకు ఆత్మ శాంతి కలగాలని కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ముల్కల మల్లేశం, భామండ్ల రవీందర్, బొల్లి రవీందర్, ఎర్రల రాజయ్య, చాడ సతీష్ రెడ్డి, కాల్వ పెద్ద కొమురయ్య, చింతల రవి, కురుమేల్లి రమేష్, పంబాల ఎల్లయ్య, తాళ్ల పెల్లి పరుశరాములు, కురుమేల్లి సంతోష్, రేవోజు కృష్ణమాచారి, యాలాల తిరుపతి, ధర్మపురి శ్రీనివాస్, పురం కిరణ్ , గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధితో పాటు శానిటేషన్ సక్రమంగా నిర్వహించాలి

**-ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలి**

**-జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య**

**సూర్య సెంటినరీ కాలనీ**



గ్రామాల అభివృద్ధితో పాటు శానిటేషన్ సక్రమంగా నిర్వహిం చాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, డీఎల్ పీవో కె. సతీష్ కుమార్ అన్నారు. రామగిరి మండలం నాగేపల్లి గ్రామపంచాయతీ లో పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ఆకస్మికంగా పర్యటించి తనిఖీ చేశారు. గ్రామంలోని ఓపెన్ ప్లాట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేయాలని, సెక్రటరీ తమ సిబ్బందితో ఇంటిం టికి వెళ్లి ఇంటి పన్ను వసూలు చేయాలని ఆయన సూచించారు. అలాగే పెండింగ్ లో ఉన్న అన్ని రకముల పౌర సేవలు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో దేవరకొండ ఉమేష్, సెక్రటరీ పెద్దపల్లి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీలో ముస్లిం సోదరుల నిరసన

**-పహాల్గాం టెర్రరిస్టులను వదలవద్దు**

**సూర్య సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని జామా మజీద్ వారి సదర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీల తో నిరసన వ్యక్తం చేశారు. జుమా నమాజ్ తర్వాత ముస్లింలందరూ మజీద్ ఆవరణలో సమావేశమయ్యారు. పహల్గావ్‌లో జరిగిన కిరాతక టెర్రరిస్టుల కిరాతక చర్యను ఖండిస్తూ వారు నిరసన తెలిపారు. వారిని మట్టి కల్పించడానికి ఏ విధంగా వెనకడుగు వేయవద్దని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్న దానికి మద్దతు తెలుపుతూ మేము కూడా భారతీయులమనే నినాదాన్ని వారు ముక్తకంఠంగా నినాదాలు చేయడం జరిగింది. ఇలాంటి కిరాతక చర్యలు ఎవరు చేసినా క్షమించరాదని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ ఎండి రహీముద్దీన్, మాజీ సర్పంచ్ ఎండి మంజూరు, ఎండి అలీముద్దీన్, ఎండి సలీం, ఎండి షమీం, సయ్యద్ షాహిదుల్లా, ఎండి హఫీసుద్దీన్, ఎండి జవూర్,ఎండి ఖలీల్,ఆఫీజ్ మోబిన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు గర్భిణీ బాలింతలలో పోషకాహార లోపాన్ని అధిగమించాలి

## - ఘనంగా పోషణ అభియాన్ కార్యక్రమం - పాల్గొన్న జిల్లా జడ్జి స్వప్న రాణి

**సూర్య, సెంటినరీ కాలనీ**



చిన్నారులు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపాన్ని అధిగమించాలని, వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా జడ్జి స్వప్న రాణి అన్నారు. మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో పోషణ అభియాన్ లో పోషణ పక్షంలో భాగంగా అంగన్వాడి ప్రీ స్కూల్ అన్వేత్ డే లో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వాలు వీరి కోసం ఎన్నో పోషకాహారాలను పంపిస్తుందని,వాటిని అర్హులైన వారందరికీ అందించాలని ఆమె సూచించారు. పెద్దపల్లి జిల్లా డిఎం&హెచ్ ఓ అన్న ప్రసన్న, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ డి డబ్ల్యు ఓ వేణుగోపాల్ రావులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన రీతిలో పోషన్ పక్వాడ్ అవగాహన కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపాన్ని నివారణకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పోషణ్ పఖ్వాడా యొక్క ఏప్రిల్ 8 నుంచి ఏప్రిల్ 22 వరకు నిర్వహించబడుతోందని, సాంకేతికత, సంప్రదాయాల సమ్మేళనంతో పిల్లలు, మహిళల్లో ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని ప్రోత్సహించడం పోషణ్ అభియాన్ లక్ష్యమన్నారు. పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం కాబట్టి, పోషన్ పఖ్వాడా-2025 లో పిల్లల జీవితంలోని మొదటి 1,000 రోజులపై దృష్టి పెడుతుందన్నారు. గర్భిణులు పోషకాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారన్నారు. అలాగే ప్రతిరోజు బలవర్ధకమైన ఆహారాన్ని కూడా తీసుకోవాలన్నారు. పిల్లల తల్లులకు ఇచ్చిన గ్రోత్ కార్డు లలో బరువు సూచించిన విధంగా ఉండాలని ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకొచ్చి పిల్లల బరువులు ఎత్తులు తనిఖీ చేయించి వారి ఎత్తు బరువు, పెరిగేలా చూడాలని చెప్పారు.అలాగే ప్రీ స్కూల్‌కు వచ్చే పిల్లలను ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తే ఆటపాటల విద్యతో పాటు అంగన్వాడి టీచర్లు పిల్లలను తల్లులుగా చూసుకుంటారని చెప్పడం జరిగింది. అలాగే పోషణ పక్షం లో భాగంగా చిరుధాన్యాలపై తల్లులకు కిశోర బాలికలకు వృద్ధులకు అవగాహన కల్పించడం జరిగింది. పోషన్ పక్వాడ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, అన్న ప్రసన్నం చేశారు. విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. మంథని సిడిపిఓ పుష్పలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీడీవో బద్రి శైలజ రాణి, అంగన్వాడీ సూపర్వైజర్లు పల్లె అనిత, సరితా,స్వప్న,అనిత, శారద,అంగన్వాడీ టీచర్లు,ఆశాలు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



### బీఆర్ఎస్ రజతోత్సవ సభకు

# ఊరు వాడా ఉప్పెనలా కదులబోతోంది

## - అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్‌పై ప్రజలు కసి తో ఉన్నారు
## - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని**



బీఆర్ఎస్ రజతోత్సవ సభలో భాగం కావాలనే భావన ప్రతి తెలంగాణ బిడ్డలో ఉందని, ఆదివారం జరగబోయే సభకు ఊరు వాడా ఉప్పెనలా కదులబోతోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఇక్కడి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదిన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే 25 వసంతాల గులాబీ పండుగలో తెలంగాణ సమాజం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. 24ఏళ్ల బీఆర్ఎస్ పార్టీ ప్రస్థానాన్ని రజతోత్సవ సభలో చర్చించడం జరుగుతుందని, కనీవినీ ఎరుగని రీతిలో కుంభమేళా తరహాలో కేసీఆర్ నాయకత్వంలో రజతోత్సవ సభకు భారీగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. రామగుండం నియోజకవర్గం నుంచి ఐదు వేల మంది ఈ సభకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్న సమయంలో బషీర్ బాగ్ లో రైతుల మృతికి నిరసనగా ఆనాడు డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కేసీఆర్ తన పదవికి రాజీనామా చేసి పార్టీని స్థాపించి 14 ఏళ్ల అలుపెరని పోరు చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక పదేళ్ల ప్రగతి ప్రస్థానం వెనక్కి పోయిందని, అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పై ప్రజలు కసి తో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ వ్యతిరేక సభగా ప్రజలు భావించి స్వచ్ఛంధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రావడానికి ఏర్పాట్లు చేసుకోవడం జరుగుతుందని, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని చందర్ తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, గోపు ఐలయ్య యాదవ్, బొడ్డు రవీందర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జనగామ కవితా సరోజిని, చెలుకలపల్లి శ్రీనివాస్, అచ్చే వేణు, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, అవునూరి వెంకటేష్, జక్కుల తిరుపతి, యాసర్ల రాజ్ కుమార్(తిమోతి) తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం చేసిన ఎంపీడీవో

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన ఆడెపు (సామ్రాట్) రాజేష్ దంపతులను కమాన్ పూర్ ఎంపీడీవో గంగాల లలిత, ఎంపీ ఓ కాటం భాస్కర్ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. గత శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు రాజేష్ తమవంతుగా యూనిఫారాలను కుట్టి అందజేశారు. దీంతో రాజేష్‌ను ఎంపీడీవో లలిత,ఎంపీ ఓ కాటం భాస్కర్ అభినందించి వారిని శాలువాతో సత్కరించారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కుక్క రవి, మరియు సిబ్బంది మేడగోని శ్రీనివాస్ గౌడ్, రాజు, నల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సుందరకాండ నృత్య ప్రదర్శన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి ఆలయం వద్ద శ్రీమాన్ సోమేశ్వర శర్మ సుందరకాండ ఏకపాత్ర నృత్య ప్రదర్శన చేశారు. ప్రజలు వీక్షించారు. హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, చిర్ర సత్యం, సూర భాస్కర్, బొజ్జ చారి, కొమ్ము శ్రీనివాస్ లతో పాటు హనుమాన్ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లింగాలు తీయుట

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో కొనసాగుతున్న వీరన్న ఉత్సవాలు భాగంగా శుక్రవారం బీరన్న పూజారులు లింగాలను పెద్ద చెరువు నుంచి తీశారు. ఇందులో భాగంగా గత మూడు రోజులుగా కొనసాగుతున్న వీరన్న ఉత్సవాల్లో భాగంగా జూలపల్లి పెద్ద చెరువులో గురువారం పెట్టిన లింగాలను గొల్ల కురుమల ఆధ్వర్యంలో డోల్ వాయిద్యాల మధ్య బోనాలతో తరలివెళ్లి లింగాలను బయటికి తీశారు. అనంతరం డోల్ వాయిద్యాల మధ్య బీరన్న లింగాలను ఊరేగించారు. బీర్ల పూజారులు కటర్లు కత్తులతో చేసిన విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకర్షించాయి. అలాగే ఆయా లింగాలను మార్గమధ్యంలో మహిళలు మంగళ హారతులతో చేరుకొని స్వాగతం పలికారు. మరో రెండు రోజుల్లో బీరన్న కొలుపు ఉత్సవాలు ముగియనున్నాయి. కాగా గొల్ల కురుమలు బీరన్న ఉత్సవాల్లో బంధుమిత్రులతో కుటుంబ సమేతంగా పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గొల్ల కుర్మాలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎలిగేడులో మండల కేంద్రంలోని కొవ్వొత్తుల ర్యాలీ

### - కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న పాత్రికేయులు నాయకులు

**సూర్య ఎలిగేడు**



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ పియుటియుడబ్ల్యూ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఎలిగేడు లోని అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన మృతులకు నివాళులర్పించారు. పాకిస్తాన్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ఉరితీయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కలవల శంకర్ భూకాల, సారయ్య,ముంజంపల్లి కొమురయ్య,ముద్రవేణి సతీష్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు గర్రెపల్లి నారాయణస్వామి, గుడుగుల మహేందర్, నేతర్ శంకర్,ఎడ్ల సతీష్ అంజయ్య,హైట్ల శ్రీనివాస్, వెంగళస్ భూమేష్,సత్యం పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఔదార్యం

### - మహేష్ కుటుంబానికి 25 వేలు అందజేత


**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణానికి చెందిన క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, నిరుపేద కుటుంబానికి మహేష్ కుటుంబానికి సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ అండగా నిలిచింది. శుక్రవారం మహేష్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 25 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండును అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఐల రమేష్, మంద శ్రీనివాస్ గౌడ్, పల్ల వాసు,కొమురవెల్లి భాస్కర్, చొప్పరి సుమన్, రిటైర్డ్ హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్, మల్లేశం, ఉల్లంగుల శ్రీనివాస్, కొలిపాక రవీందర్, వెంకటేష్, ఫెగడ పరుశరాములు, దూడం లింగమూర్తి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా పై అవగాహన ర్యాలీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వైద్య సిబ్బంది శుక్రవారం మలేరియా పై అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం మలేరియా నివారణ వ్యాధి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనివాస్, మహేందర్, సిరి చందన సత్యనారాయణ రావు, నిహారిక, హెచ్ ఈ ఓ శ్రీనివాస్ వినీత్, పీహెచ్‌ఎన్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ నీరజ, ఏఎన్‌ఎంలు సరోజన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

## -పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి అని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శిలు చే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చూసే బాధ్యత ప్రతి కార్యదర్శి పై ఉందని అన్నారు. తాగునీటి ఎద్దడి ఉన్నచోట దానికి ప్రత్యామ్నాయంగా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు.



ఈ వేసవిలో మిషన్ భగీరథ నీరు తక్కువగా రావడం జరుగుతుందని దాన్ని వృధా చేయ కుండా వాడుకునేలా ప్రజలకు తెలియజే యాలని అన్నారు. ఎక్కడైనా పైప్ లైన్ పగిలినచో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి తాగునీరు అందించాలని అన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ ను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి కార్యదర్శి గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యదర్శుల పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ ఎంపీడీవో గంగాల లలిత ఎంపీ ఓ కాటం భాస్కర్, గ్రామ కార్యదర్శులు రాజ్ కుమార్, బచ్చల ప్రసాద్, అంబటి శంకర్, రామ్మోహన్, జంజర్ల అమల , ప్రవళిక, సాయి శ్రీ, ముల్మూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సి.హెచ్.పి, ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ లను సందర్శించిన కార్పొరేట్ స్టోర్స్ జి.యం.

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కార్పొరేట్ స్టోర్స్ విభాగం జనరల్ మేనేజర్ పి.ఎలీషా శుక్రవారం రామగుం డం-3 ఏరియాలోని సి హెచ్ పి, ఎస్.యం.ఎస్ ప్లాంట్ లను సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టోర్ లలో యంత్రాల విడిభాగాల నిర్వహణ విధానం, మెటీరియల్ అప్ కీపింగ్ లాంటి విషయాలపై చర్చించి పలు సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం పిట్ స్టోర్స్, ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ లోని ట్రక్ వాహనాల పనితీరును పరిశీలించారు. స్టోర్స్ మెటీరియల్ ఇన్వెంటరీ తగ్గించాలి అందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ భాస్కర్, ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ మేనేజర్ పి.శరవణన్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట లో మహనీయుల జయంతోత్సవానికి తరలిరావాలి

### - ఊరురా ప్రచారం లో సంఘాల నాయకులు

**సూర్య, ఇల్లంతకుంట.**



ఈ నెల 30 న ఇల్లంతకుంట లోడా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం కూడలిలో మహాత్మ జ్యోతి బా పూలే,డా.బి.ఆర్. అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతోత్సవ సభకు ప్రజలు భారీగా తరలిరావాలని, దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాయకులు మండలం లోశుక్రవారం ఊరురా ప్రచార రథంను ప్రారంభించారు. సభ విజయవంతం చేయుటకై అన్ని గ్రామాల్లో ప్రచారం నిర్వహించుటకు పెద్దలింగాపూర్ గ్రామంనుండి షురూ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కన్వీనర్ సావనపెల్లి రాకేష్,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు పసుల బాలరాజు,ప్రజా సంఘాల జిల్లా నాయకులు గన్నేరం నర్సయ్య, దళిత సంఘాల జిల్లా నాయకులు పసుల వెంకన్న,ఏమ్మార్పిఏస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ, నాయకులు రామంచ లచ్చయ్య,దర్శనం బాలన్న,కోలపురి మహేష్, శనిగరం అనిల్,భూత్కూరి ఆంజనేయులు,చిట్యాల సంజిత్,పసుల మధు,తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ వైద్యులు కొవ్వొత్తులతో ర్యాలీ

**సూర్య, హుజురాబాద్:**

కాశ్మీర్ లోని పహల్గంలో పర్యాటకుల పై ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ శుక్రవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ, ఉగ్రవాదులను ఏరి వేయడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఉగ్రవాదుల చర్యలను ఖండించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్, కోశాధికారి డాక్టర్ తొగరు విద్యాసాగర్, కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ నాగలింగం, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ ఎన్. రమేష్, డాక్టర్ బండి శృతి, డాక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవుల కార్మిక దినోత్సవం, మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**సూర్య బోయినపల్లి..**



మండలం కోరమ్ గ్రామ హమాలీల ఆధ్వర్యంలో మేడే, కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. మే ఒకటో తేదీన జరుపుకునే మేడే దినోత్సవం మండల కేంద్రంలో కష్టజీవుల ఎర్రజెండాను ఎగరవేయడం జరుగుతుంది కాబట్టి ఆ రోజు ఈ మండలంలో ఉన్న గ్రామాల అన్ని రంగాల కార్మికులు హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, మహిళా బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, సన్న కారు చిన్న కారు రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల కష్టజీవులు అందరూ ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్ పిలుపునివ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కో రేమ్ హమాలి కార్మికులు సంబు వీలందర్, ఇస్తారి, మేకల శీను, మేకల మహేందర్, పెద్ది గారి అశోక్, ఎండి రహీం, రాగుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం నిందితులను కఠినంగా శిక్షించాలి

### -మహ్మద్ ఆజ్జు-

**సూర్య బోయినపల్లి..**



జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం వద్ద ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది ని కాల్చి చంపడం హేయమైన చర్య అని,నరమేదానికి పాల్పడిన ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకోవాలని బోయినిపల్లి మండల మాజీ కో-ఆప్షన్ మెంబర్ మహ్మద్ ఆజ్జు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.పహల్గాం ఉగ్ర దాడిలో మరణించిన వారందరికీ అశృనివాళులు అర్పిస్తున్నాం అని,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ముస్లిం సమాజమంతా దేశభద్రతకు మద్దతుగా నిలుసుందన్నారు. దేశముందు మతం గోప్ప కాదని అన్నారు.ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో అణచివేయాలి అని అన్నారు.

## రజతోత్సవ మహా సభను విజయవంతం చెయ్యాలి.

### - ప్రజలను కోరిన మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య.

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం,భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభకు చిగురుమామిడి మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి అంజయ్య, కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం రోజున నవాబుపేట గ్రామంలో రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో బూటకపు హామీలతో అమలులోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పతనానికి ఈ బహిరంగ సభ నాంది కావాలని, కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టడానికి గ్రామ గ్రామాన కార్యకర్తలు కంకణ బద్ధులై, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను వివరిస్తూ ప్రజలను బహిరంగ సభకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల ాధ్యక్షుడు రామోజ్ కృష్ణమాచారి, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మకూబల్ పాషా, నాయకులు శరభంద రెడ్డి, కిష్టారెడ్డి, బోయిని సతీష్, కొక్కిస రవీందర్, ఆగయ్య, కూతురు రాజిరెడ్డి, ఎడెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

## పహాలామ్ ఉగ్రవాదుల దాడి ని ఇల్లంతకుంట లో ముస్లిం మైనార్టీ సభ్యుల ఖండన.నిరసన ర్యాలీ

**సూర్య, ఇల్లంతకుంట.**



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాదులు చేసిన దాడిని నిరసిస్తూ ఇల్లంతకుంట లో ముస్లిం మైనార్టీ సభ్యులు ర్యాలీ నిర్వహించి 5 నిమిషాలు పాటు మౌనం ఘటించారు. హిందూస్తాన్- జిందాబాద్,వందే-మాతరం అంటూ నినాదలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రపంచ దేశం లో అనేక, కులాలు, మతాలు, దేశానికి వచ్చే సరికి మాత్రం అందరం భారతీయుల మన్నారు. దేశం లో మతం పేరు తో మారణహోమం సృష్టించాలను కోవడం చాలా దారుణమన్నారు.ఈ కార్యక్రమం లో ఎండి,నయీమ్,ఎం డి సాదుల్,ఎండి అజీమ్,ఫహీం, ఇమ్రాన్, అసిఫ్ రజా,అశ్వక్, బబ్లు,జావీద్, అభిద్, ఖధీర్, నవాబ్, ఖలీల్,మండల, గ్రామాల మైనారిటీ సభ్యులు పాల్గొన్నారు.

## "ఆటవిడుపు" కోసం "చెరువు" మైదానం..

### ప్రభుత్వ స్థలం లేక చెరువులోనే క్రికెట్ ఆడుతున్న యువత..

**సూర్య రామడుగు**

క్రీడలు యువతకు మానసిక శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయి.. గ్రామీణ ప్రాంతాలలో యువత క్రీడలు ఆడుకునేందుకు కనీసం మైదానాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినప్పటికీ గుండి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలోనే చేయడం గమనార్హం.. దీంతో యువకులకు ఆడుకునేందుకు సరైన స్థలం లేక రామడుగు మండలం గుండి గ్రామంలో బస్టాండ్ పక్కనే ఉన్న చెరువులోనే యువత క్రికెట్ ఆడుతున్న దృశ్యం సూర్య ప్రతినిధికి కెమెరాకు చిక్కింది... ప్రస్తుతం వేసవి కాలం కావడంతో చెరువులో నీరు ఇంకిపోయింది.. దీంతో ఖాళీగా ఉన్న స్థలం మైదానంల ఉండడంతో యువకులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో ఉత్సాహంతో క్రికెట్ ఆడుతూ ఉల్లాసంగా గడుపుతున్నారు.. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం యువత క్రీడల కోసం ప్రత్యేక ఆట మైదానాలను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు..

## క్రొవ్వొత్తులతో ర్యాలీ,శ్రద్ధాంజలి

**సూర్య, ఇల్లంతకుంట**

జమ్మూ, కాశ్మీర్ లోని పహాల్గామ్ లో టూరిస్టైన హిందువులపై దాడి చేసిచంపిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో బస్టాండ్ ఆవరణనుండి వివేకానంద విగ్రహంవరకు, గాలిపల్లి లో స్కూల్ ఆవరణవరకు యువకులు పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు,వెంటనే వారిపై ప్రతికార చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మృతి చెందిన వారికి ఆత్మ శాంతి కలగాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో గాలిపల్లి ఈతరం యూత్ అధ్యక్షులు గోవికారి నరేష్, సభ్యులు, తదితరులున్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 82 మంది లబ్ధిదారులకు 82,09,512 రూపాయల కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా 118 మంది సీఎం ఆరిఫ్ లబ్ధిదారులకు రూ 32 లక్షల 64, ఐదువందల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పనిచేయని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ జగదీశ్వరరావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ , మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భారీ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగులు భారీ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియా కేకే ఓసీపీ లో 40 టన్నుల క్రేన్ను మందమర్రి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రేన్ ప్రారంభంతో కే.కే ఓ.సి ప్రాజెక్టు పనులు మరింత వేగంగా, సమర్థవంతంగా సాగే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా సంప్రదాయ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్.వంశీధర్, ఇంచార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, ఏఐటియుసి పిట్ సెక్రటరీ మర్రి కుమారస్వామి, మందమర్రి సిఏంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, ఏఐటియుసి ఇంచార్జ్ ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.